THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

గోలకొండ పత్రిక

Estd. 1926 101949 సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ. Regd No H 92

సంపుటి: 19 సంచిక: 67 ** హైదరాబాదు, సోమవారం 14-3-1966 ** 4 పేజీలు 7 పైసలు

గోలకొండ పత్రిక చందారేట్లు

సంవత్సరానికి	రు. 27-00
అర్ధ సంవత్సరానికి	14-00
మూడు నెలలకు	7-00
విదేశాలకు	7 పైసలు
అదిబారం సంచికి	10 పైసలు

మూడు నెలలకు తక్కువ చందా తీసుకోబడదు.

ఇండొనీషియాలో జరుగుతున్న మార్పులు

జకార్తా, మార్చి 18

ఇండొనీషియా ప్రథమ ఉపప్రధాని విదేశాంగ మంత్రి అగు డాక్టర్ సుబాన్‌డ్రియో మూడవ ఉపప్రధాని డాక్టర్ లాయ్ సాత్జో మరో ఇరువదిమంది మంత్రి మండలి సభ్యులు ప్రస్తుతం అరెస్టులో ఉన్నారు.

ప్రకటం వెల తొలగించబడిన ఆర్మీరల్ మార్తాడనాథ నౌకాదళాధిపత్యాన్ని స్వీకరించాడు. మాజీ రక్షణ మంత్రి జనరల్ నాసుషన్ తిరిగి ప్రభుత్వంలో చేరుతాడని తెలుస్తున్నది.

పశ్చిమ బెంగాల్‌లో క్రమంగా పరిస్థితుల సర్దుబాటు

దర్యాప్తుకమిషన్ ఏర్పాటు, నిర్బంధించిన వామపక్షీయుల విడుదలకు నిర్ణయం

కలకత్తా, మార్చి 18

పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం శాంతిభద్రతలకు భంగకరంగా పరిణమించిన ఇటీవలి సంఘటనల కారణాలను దర్యాప్తుచేయుటకు కమిషన్‌ను నియమించుటకు నిర్ణయించింది. ప్రస్తుత ఆహార ఆందోళన సందర్భంగా భారత రక్షణ నిబంధనల అనుసరించి అరెస్టు చేయబడిన ముప్పదిమందిని గూడా పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం విడుదల చేస్తుంది. వీరిలో 18మంది శాసనసభ్యులున్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి పి. సి. సేన్ పత్రికా సమావేశంలో ఈ నిర్ణయాన్ని వెల్లడి చేశారు. ముగ్గురు సభ్యులతో కూడుకున్న ఈ కమిషన్‌కు ప్రస్తుతం పరిశీలనలోనున్న లేక రిజిస్టరయిన అధ్యక్షునిగా వ్యవహరిస్తారు. శ్రీసేన్ అరెస్టు చేసిన శ్రీ ప్రతిభా సమావేశానికి కేంద్ర హోం మంత్రి నందా, ఆహార మంత్రి సుబ్రహ్మణ్యం పశ్చిమబెంగాల్ మంత్రులు కొందరు హాజరయినారు.

ఆహార ఆందోళన సందర్భంగా అరెస్టు చేయబడిన ప్రతిపక్ష సభ్యులు 30 మంది విడుదలకు పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం చేటిరాత్రి ఉత్తర్వులు జారీ చేయగలదు.

అల్లరులు కారణాల దర్యాప్తునకు ప్రభుత్వం దర్యాప్తుకమిషన్ అధ్యక్షునిగా ఉండే జడ్జి రాష్ట్రం అవతలవారైతే ఉంటారా? అన్న ప్రశ్నకు ప్రభుత్వం ఇంకా ఆ సందర్భంగా ఎట్టి నిర్ణయాన్ని తీసుకోవలేదని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి అన్నారు ఈ కమిషన్ విచారణాంశాలుగూడా రూపొందించబడవలసిఉన్నయికమిషన్ నియామకం అరెస్టు చేయబడిన ప్రతిపక్ష సభ్యుల విడుదల రెండూ పశ్చిమ బెంగాల్ ప్రభుత్వానివేనని నేడు శాంతియుతమైన ఊరేగింపునకుముందే తీర్మానాలు తీసుకొనబడినవనిపశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రితెలియచేశారు.

పశ్చిమ బెంగాల్‌లో ప్రశాంతతను నెలకొల్పచేయుటకై ప్రభుత్వం తీసుకుంటున్న ఉదాత్తమైన చర్యఇది అని కేంద్ర హోం మంత్రి శ్రీ నందా అన్నారు. ఈ నిర్ణయాలు సాధారణ పరిస్థితుల నెలకొల్పచేయగలవా? అని ప్రశ్నించగా ఔనన్నారు.

పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం నిర్బంధమునుండి విడుదల చేయమన్న వారిలోసోమ్‌నాథ్‌లాహిరీకై లేన్ అధికారి జతిన్ చక్రవర్తి ఉండగలరు.

శ్రీ నందా రేపు పశ్చిమ బెంగాల్ ప్రతిపక్ష ఎం. పి. లు యితరనాయకులతో సంప్రదించగలరు.

మౌన ఊరేగింపు

ప్రస్తుతపు ఆహార ఆందోళనలో అమరులుఅయిన వీరుల సంస్మరణ దినముగా పరిగణిస్తూ నేటి మధ్యాహ్నం మౌనఊరేగింపు హామ పట్టాల బ్రిడ్జ్ మండలిచే తీయబడినది- మైలుపొడవు సాగిన ఊరేగింపునకు శ్రీమతి లేఖ చక్రవర్తి భూపేశ్‌గుప్త త్రిదిబ్ చౌధురి ఎన్- సి- చటర్జీ డి- యల్- సేన్ గుప్త దినేశ్ భట్టాచార్య మొదలగు వారు వాయకత్వం వహించారు.

పరిస్థితిలో అభివృద్ధి

24 పరగణాలు హుగ్లీ, హౌరా, బుర్దాన్ జిల్లాలలో గత మూడురోజులుగా ఉద్రిక్తంగా ఉన్న పరిస్థితి నేడు సాధారణ స్థితికి వచ్చింది. ఈ రోజు ఎచ్చట ఎట్టి అవాంఛనీయమైన సంఘటనలుజరుగలేదు. కలకత్తాలో మాత్రం కొన్ని స్వల్ప సంఘటనలు జరిగాయి. మిగతా అన్నిచోట్ల ప్రశాంతత నెలకొంటున్నది.

హిందువులు సిక్కులు సోదరులు

పంజాబీసూబా వ్యతిరేకతను మాని శాంతి భద్రతల పరిపోషణకు స్వర్ణసింగ్ విజ్ఞప్తి

జలంధర్, మార్చి 18

పంజాబీసూబానుఏర్పాటుచేయకము వల్ల ఏకవర్గాన్ని అణిమానించినట్లు లేక వ్యతిరేకంగా చేసినట్లు కాదని విదేశ వ్యవహారాల మంత్రి స్వర్ణసింగు తెలిపారు-

పంజాబీసూబా కేవలం భాషా ప్రాతిపదికపై ఏర్పరచ బడుతున్నది- పంజాబీభాష సంకేతమానికయి ఉపకరిస్తుంది- దీనివిషయమై ఎట్టి దురభిప్రాయాలను కలిగి ఉండవలసిన పని లేదు. పంజాబ్‌ను ద్విభాషా రాష్ట్రంగా మార్చుటకు చేసిన ప్రయోగం పనికి రాకపోయింది- అని అన్నారు వీరు-

కాకాకాలేల్‌సింగ్ వర్ధంతి సందర్భముగా ప్రసంగిస్తూ పంజాబీ సుబా భారత అంతర్భాగంగానే ఉంటుందని తీసి నిర్ణయంవల్ల దేశ సంఘటితకు ఎట్టివస్తం కలుగబోదని అన్నారు- కార్యశూన్యరహితమయిన తీవ్రమైన లు బాయకులు ప్రజలను రెచ్చగొట్టి లాభపడదామనుకున్నారని ప్రజలు వీరిని కనిపెట్టి నడుచుకోవాలన్నారు-

స్వర్ణసింగ్ ఇంకా ఇలా చెప్పారు- హిందువులు సిక్కులు సోదరులు- అంతకాకలిని దేశసమగ్రతకు పంజాబీసూబా కృషిచేయవలసిన భారం- అంతరంగికంగా శాంతిభద్రతలు కాపాడటం మన ధర్మం- హిందీభాషను తెలుపడంవల్ల అకాలీదళ్ మాస్టర్ తారాసింగు పంజాబీ భాషకు పేరేయడము లేదని హిందీ మనజాతీయభాషఅనిదానిని తగురీతిగా గౌరవించాలని అన్నారు.

ఐంగారు నగల ఎగుమతి తేదీపొడిగింపు

న్యూఢిల్లీ, మార్చి 18

10 జనవరి 1966 కు పూర్వం 14 క్యారెట్లకు మించి తయారు చేయబడి, ఇంతవరకు అమ్మకం కాని బంగారు నగలు ఇతర వస్తువులు 31 డిసెంబర్ 1966 వరకు ఎగుమతి చేయవచ్చునని ప్రభుత్వం ప్రకటించినది. అయితే ఈబంగారు నగలలో 40శాతం కంటె మించి బంగారం ఉండకూడదు.

14 క్యారెట్లకు పైగా ఉన్నవున్న బంగారు నగలు పునర్నిర్మాణాల సౌకర్యంకోసం ప్రభుత్వం ఇంకకుమారు ఎగుమతి తేదీని 31 మార్చి 1966 గా నిర్ణయించింది. ఇప్పుడు ఈ తేదీని పొడిగిస్తూ ప్రభుత్వం ఒకప్రకటన జారీచేసింది.

రొంపిచెర్లలో 6 నెలలపాటు పోలీసు కాపలా

గవర్నర్ ఆదేశం

హైదరాబాద్, మార్చి 18

గుంటూరు జిల్లాలో పర్చూరు పేట తాలూకాలోని రొంపిచెర్ల గ్రామంలో శాంతి-భద్రతలకు విఘాతము వున్నందున, ఉద్రిక్త పరిస్థితి కొనసాగుతున్నందువల్ల రాష్ట్ర గవర్నర్ అ గ్రామంలో 6 నెలలపాటు ప్రత్యేక పోలీసు సిబ్బంది కాపలా వుండాలని ఆజ్ఞలు జారీచేశారు. ఈ పోలీసులు 11 మార్చి 1966 నుండి అక్కడ వుంటారు - వీరికి రోజువారి అయ్యేఖర్చులు గ్రామ ప్రజలు భరించాలని కూడా గవర్నర్ ఆదేశం వివరిస్తున్నది.

గుంటూరులోని మరో గ్రామం కొండపాడులో కూడా 11 మార్చి నుండి 6 నెలలపాటు పోలీసులు కాపలా వుండాలని గవర్నర్ మరో ఆదేశాన్ని జారీచేశారు.

నల్లగొండ పంచాయతి సమితుల యువకులకు శిక్షణ

(మా విలేఖరి)

హైదరాబాదు, మార్చి 18

హైదరాబాద్ రాజేంద్రనగర్‌లో యిటీవల ప్రారంభించబడిన యువజన శిక్షణ కేంద్రములో నల్లగొండ జిల్లా అధ్వర్యమున ఈ దిగువ సభ్యులు పాల్గొనిరి.

(1) శ్రీ ఆగమనోహర్ రెడ్డి మిర్యాలగూడ సమితి, (2) శ్రీ భగవంతు భోనగిరి సమితి, (3) అబీబుల్లా హుజూర్ నగర్ సమితి.

ఈ సభ్యులకు (12) రోజులు యువజన కార్యకలాపములపై శిక్షణ యివ్వబడెను.

కొన్ని పరిశ్రమల కార్మికుల స్థితిగతుల దర్యాప్తుకు 4 కమిటీల నియామకం

హైదరాబాదు, మార్చి 18

కనీసవేతనచట్టంకింద ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తివాచీలు నేసే అడవారి, కాలువలు నేసే కార్మికులకు, మానె మిల్లులు, మైకా పరిశ్రమ, ఆటోమోటైల్ ఇంజనీరింగ్ వర్క్‌షాపులలోని కార్మికుల ఉద్యోగ పరిస్థితులను దర్యాప్తు చేయడానికి కాలుగు కమిటీలను నియమించింది.

ప్రతి ఒక్క కమిటీలో స్వతంత్ర ప్రతిపత్తిగల సభ్యులు, యజమానులు, కార్మికుల ప్రతినిధులు వుంటారు.

మైకా పరిశ్రమలపై కమిటీకి రిటైర్డు ఇంజనీర్ శ్రీ యస్. శేషగిరిరావు నాయకత్వం వహిస్తారు.

మానె మిల్లుల కమిటీకి శ్రీ వి. వెంకటరమణారెడ్డి. ఉన్ని తివాచీల కమిటీకి శ్రీ ఎ. రంగాచారులు. ఆటోమోటైల్ ఇంజనీరింగ్ వర్క్‌షాపుల కమిటీకి శ్రీ టి.వి. లక్ష్మణరావు (ఉస్మానియా యూనివర్సిటీలో మెకానికల్ ఇంజనీరింగ్‌లో రీడర్.)

ఈ కమిటీలు 8 నెలలోగా తమ నివేదికలను అందించాలని ప్రభుత్వం కోరినది.

రసాయన శాస్త్రములో పి. హెచ్. డి. డిగ్రీ

హైదరాబాదు. మార్చి 18

రసాయనశాస్త్రములో పి-హెచ్-డి- డిగ్రీకయి థీసిస్ సమర్పించిన శ్రీ శ్రీ. సూర్యనారాయణకు ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (పి- హెచ్-డి-) డిగ్రీ అర్హులని నిర్ణయించింది.

కేంద్రమంత్రి శ్రీ సంజీవరెడ్డి

హైదరాబాదు, మార్చి 18

కేంద్ర రవాణా పౌరవిమానయాన మంత్రి శ్రీ సంజీవరెడ్డి నేటి మధ్యాహ్నం భువనేశ్వర్ నుండి కొడురోజుల కుటుంబపై ఇక్కడికి వచ్చారు. రేపు వీరు రాజ్యసభ సభ్యత్వానికయి నామినేషన్ దాఖలు చేస్తారు.

అమృతసర్‌లో పోలీసుకాల్పులు

లందు ఒకరిమృతి

మరోముగ్గురిస్థితి ఆందోళనకరం; సూవా వ్యతిరేకుల అసాంఘిక చర్యలు

అమృత్‌సర్, మార్చి 18

నేడు జలంధరులో పోలీసులు జరిపిన కాల్పులలో రవీంద్ర కుమారను 5సంవత్సరాల బాలుడు మరణించాడు తుపాకి గుండు దెబ్బతగిలిన మరో ముగ్గురి స్థితి ఆందోళనకరంగా ఉన్నది.

నగరపు వివిధ భాగాలలో గృహదహనాలు జరిగినట్లు పోలీస్‌లకు సమాచారమందినది. నేటి మధ్యాహ్నము లాహోరీగేట్ జారీగేటు వద్ద పోలీసులు పలుమారులు ప్రదర్శకులపయి లాఠీఛార్జి చేశారు. ఈ సంఘటనలవల్ల కర్ఫ్యూ తిరిగి విధింపబడినది.

పంజాబీ సూబా ఆందోళనవారులను చెదరగొట్టడానికయి పోలీసులు నేడు ఇళ్ళపట్ల తెండుతోట్ల కాల్పులను జరిపారు. ఈ కాల్పులందు ఇద్దరుగురు గాయపడినారు, వీరిలో ముగ్గురికి తీవ్రమైన గాయాలు తగిలినవి.

కాకా మేహర్‌సింగ్ జిల్లాలో పోస్టు ఆఫీసు నష్టపరచుటకు ప్రదర్శకులు ప్రయత్నించగా పోలీసులు జరిపిన కాల్పులవల్ల ఒకరు గాయపడినారు. కొంతాయి వాలాబు జిల్లాలో పోలీసులు జరిపిన కాల్పులందు మరో నలుగురు గాయపడినారు.

లుధియానా, మార్చి 18

ఇక్కడ పురానీకోత్వాలి ప్రాంతములో ఆరు సబ్ పోస్టాఫీసులు ఒక రైల్వే బుకింగ్ ఏజెన్సీ ఆఫీసుపై నేటి మధ్యాహ్నం పంజాబీ సూబా వ్యతిరేకులు దాడులు జరిపి రికార్డులను భగ్నీచర్‌ను ఇతర చరాస్తులను తగులబెట్టి ధ్వంసంచేశారు.

దుండగులు పురానీ కోత్వాలీలో ఈ రికార్డులన్నీ తగులబెట్టడమే కాక విధులలో ఉండే పలు ఉత్తరాల పెట్టెలను తెరచి వానిని తగులబెట్టారట.

మరో సబ్ పోస్టాఫీసు రైల్వే బుకింగ్ ఆఫీసు రికార్డుల తగుల బెట్టడానికి యువకులు ప్రయత్నించగా పోలీసు బెత్తపుఛార్జి చేసి చెదరగొట్టింది. పోలీస్ బృందంకన్నా ఆందోళన పరులసంఖ్య పెంగిపోయుటచే పరిశీ అదనపు పోలీసు సిబ్బంది పిలిపించబడినది. ప్రదర్శకులను చెదరగొట్టడానికి బాష్పవాయువు ప్రయోగించారు.

117 మందికి గాయాలు

చండీగర్, మార్చి 18

ఇటీవల అమృతసర్ లూధియానా జలంధర్ హిస్సార్‌లలో పంజాబీ సూబా వ్యతిరేకులు పోలీసుల మధ్య జరిగిన ఘర్షణలందు కనీసము 92 మంది పోలీస్‌వారు పౌరులుగాయపడినారని వీరిలో ఇద్దరికి తీవ్రముగా గాయాలు తగిలాయని సమాచార మంది నట్టు ప్రభుత్వ అధికార ముఖ్యమంత్రి శ్రీ రామ్‌కిషన్‌లాల్ నేడు పత్రికలవారికి తెలిపారు.

నేటినుండి ఖిలాయి కర్మాగార కార్మికుల సమ్మె

బహిరంగసభలనూ, ఊరేగింపులనూ నిషేధిస్తూ అధికారుల ఆజ్ఞలు

ఖిలాయి, మార్చి 18

బహిరంగసభలనూ, ఊరేగింపులనూ ఖిలాయి పట్టణం ప్రాంతాలలోను, కార్మిక వాడలలోనూ నిషేధిస్తూ ఆజ్ఞలు జారీయయినాయి. రేపటినుండి కార్మిక సమ్మె జరుగనున్నదని, శాంతి భద్రతలకు కొరకనీ ఈ ఆజ్ఞలు జారీ చేయబడ్డాయి.

ఖిలాయి కర్మాగారపు నిర్మాణ శాఖలోనున్న కార్మికులలో పాలుగు వేల మందిని మార్చి 15 వ తేదీన తీసివేస్తున్నట్లు నోటీసులు జారీ అయినాయి. ఇందుకు నిరసన అఖిలభారత ఫెడరేషన్ యూనియన్ కాంగ్రెస్, హింద్ మజ్దూర్ పంచాయత్, యునైటెడ్ ట్రేడు యూనియన్ కాంగ్రెస్ అధ్యక్షత ఉన్న కార్మిక సంఘాలు సమ్మెకు పిలుపునిచ్చాయి.

సమ్మె చట్టవిరుద్ధమైనదని ప్రభుత్వం ప్రకటించింది.

నిన్న 12 వేల మంది కార్మికులు, నాలుగువేల మంది కార్మికుల తొలగింపుకు నిరసనగా ప్రదర్శనల జరిపారు.

పశ్చిమ బెంగాల్ పరిస్థితిపై ప్రతిపక్షాలతో సంప్రదింపులు

న్యూఢిల్లీ, మార్చి 18

పార్లమెంటులోని ప్రధాన ప్రతిపక్ష సభ్యులు పశ్చిమ బెంగాల్ ఎం.పి.లను సమావేశపరచి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడు పశ్చిమ బెంగాల్ పరిస్థితిని చర్చించారు. ఈ సమావేశం 45 నిమిషాలపేపు శ్రీమతి గాంధి అధికార గృహంలో జరిగింది. శ్రీమతి గాంధి బెంగాల్ పరిస్థితిపై ప్రతిపక్ష సభ్యుల అభిప్రాయాలను పరిస్థితుల చక్కదిద్దడానికి వారు ఇచ్చే సలహాలను విన్నారు పశ్చిమ బెంగాల్ ఆహార పరిస్థితి శాంతిభద్రతలకు సంబంధించిన అంశాలు చర్చకు వచ్చాయి. ప్రతిపక్ష సభ్యులు డిటెన్యూలను విడుదలచేయాలని ఇటీవలి ఘర్షణలో పోలీస్ కాల్పులపై న్యాయ విచారణ జరుపాలని కోరారని తెలుస్తున్నది.

ఘనా సైనిక ప్రభుత్వానికివ్యతిరేకంగా పోరాటం

అఖిల ఆఫ్రికన్ కార్మిక సంఘం పిలుపు

కాసబ్లాంకా, మార్చి 18

ఘనాలోని సైనిక ప్రభుత్వానికి వ్యతిరేకంగా తిరుగుబాటుతో పోరాడడానికి సిద్ధమవుతామని నిన్న ఇక్కడ అఖిలఆఫ్రికా కార్మికసంఘాల ఫెడరేషన్ ప్రకటించింది.

ఘనాలోని సామ్రాజ్య వాదులకు తొత్తుగా ప్రభుత్వానికి విరుద్ధముగా పోరాడడానికి ఆఫ్రికన్ కార్మికులు దరు ఏకం కావలసిందని ఈ ఫెడరేషన్ పిలుపు నిచ్చింది.

ఇక్కడ జరుగుతున్న సంఘం కార్యవర్గం జరిపిన సమావేశాలు ముగిసినతర్వాత పై ప్రకటనలో ఘనాలోని అభివృద్ధి నిరోధకులను ఎదిరించి, మహాసాయకులైన ఎ ప్రజలూ పోరాటముగా కార్మికులందరు కదలండని, ఘనా కార్మికుడియానియన్ నాయకుడు జాక్ టెయ్‌గా ను నిర్బంధ చేయాలని డిమాండ్ చేశారు.

500 మంది మహారాష్ట్ర ప్రభుత్వోద్యోగుల 13 గంటల నిరాహార దీక్ష

నాగపూర్, మార్చి 18

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానముగా కరువు భత్యం పెంచవలసిందని నేటి ఉదయము నుండి మహారాష్ట్ర ప్రభుత్వోద్యోగులు దాదాపు 500 మంది 13 గంటల నిరాహార దీక్ష పాటించారు.

ఉదయం 7 గంటలకు మొదలైన ఈ నిరాహార దీక్ష నేటిరాత్రి 8 గంటలకు ముగుస్తుందని నేడు నాగపూర్లో రాష్ట్రసచివాలయ వర్కర్ సంఘటన ప్రధాన కార్యదర్శి శ్రీ యస్. బి. మహాలో ప్రకటించారు.

ఈ నిరాహారదీక్ష రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల సంఘము సామూహిక అన్న పరిత్యాగం చేయాలని పిలుపు నిచ్చినదృష్ట్యా జరిగింది.

ఆహారక్లిష్టతరాజకీయ అస్థిరత్వానికి దారితీయదు

ప్రస్తుత సంఘటనలపై ప్రధాని శ్రీమతి గాంధి అభిప్రాయం

న్యూయార్క్, మార్చి 18

భారతదేశం తీవ్ర ఆహార క్లిష్టతను ఎదుర్కొంటున్నా ఈ క్లిష్టత రాజకీయ అరాజకత్వానికి దారితీయలేదని ఢిల్లీలో ఇంటర్వ్యూచేయబడిన లెలివిజన్ ఇంటర్వ్యూలో ప్రధాని శ్రీమతి గాంధి తెలిపారు.

పరిస్థితి అదుపులోనే ఉన్నదని ప్రధాని అమెరికన్ ప్రాడ్‌కాస్టింగ్ కంపెనీ ప్రతినిధి వేసిన ప్రశ్నకు సమాధానమిచ్చారు.

భారతదేశం తీవ్ర జాతిస్థితికి ఎదుర్కొంటున్నదని ఇప్పుడు జాతిమంతా ప్రజలు తిండిలేకుండా మలమల మాడి చనిపోవడంకాదని అన్నారు. వియత్‌నామ్-చైనా ఇండియా - పాకిస్తాన్ సంబంధాలపయి వేసిన ప్రశ్నలకు సమాధానమిచ్చారు.

వియత్‌నామ్ విషయమై భారత ప్రభుత్వం ఉభయ పక్షాలమధ్య సంప్రదింపుల ఏర్పాటు చేయడానికి తోడ్పడదలుస్తున్నదని కాని తక్షణమే ఇట్టి సంప్రదింపుల ఏర్పాటు చేయడము సాధ్యంకాదేమోనని శ్రీమతి గాంధి అభిప్రాయపడినారు.

చైనా ప్రమాదాన్ని ఆసియా రాజ్యాలు ఎదుర్కొనేలా చేయుటకు ఒకటే మార్గమని అది ఈ దేశాలు ఆర్థికంగా రాజకీయంగా బలపడి వాస్తవమైన స్వతంత్ర దేశాలుగా మనగలిగేలా చేయడమేనని సూచించారు. ప్రపంచబ్యాంకు అధ్యక్షుడు యూజీన్ బ్లాక్‌ను తాము కలువదలుస్తున్నామని ఉభయదేశాల మధ్య ఇంకా చాలా విషయాలలో సంబంధాలను కొనసాగించాల్సి ఉన్నదన్నారు. పాకిస్తాన్ ఇంకా కోరుతున్నటుల కాశ్మీర్‌లో ప్లెబిసైట్ కు అవకాశము లేదన్నారు. మత ప్రాతిపదికపై ప్లెబిసైట్ పెట్టడం అనర్థాలకు దారితీస్తుందని దీనివల్ల భారతదేశం బలహీనపడగలదని పాకిస్తాన్ గూడా ఏమీ లాభపడలేదని ప్రధానిఅన్నారు.

భారతదేశం లో ఆహార కొరత వివరణతోపాటు వ్యవసాయపారిశ్రామిక ఉత్పత్తులను పెంచవలసి ఉన్నదనిఇవన్నీ పరస్పర సంబంధంతల సమస్యలని అన్నారు వీరు.

జాన్సన్ వియత్నాం విధానానికి 38 గవర్నర్ల సమర్థన

వాషింగ్‌టన్. మార్చి 18

ప్రెసిడెంట్ జాన్సన్ వియత్నాం పట్ల అనుసరిస్తున్న విధానాన్ని సమర్థిస్తూ నేడు 38 అమెరికన్ రాష్ట్రాల గవర్నర్లు ఒక తీర్మానాన్ని ఆమోదించారు-

అమెరికన్ దేశీయ-విదేశీయ విధానాలపయి ప్రెసిడెంట్ జాన్సన్‌తో అమెరికాలోని 54 రాష్ట్రాల గవర్నర్లలో 46 మంది వైట్‌హౌస్‌లో చర్చలు జరిపారు. ఆ చర్చల ఫలితమే పై తీర్మానం ఆమోదానికి దారితీసింది.

టెహెమో రాష్ట్రపు రిపబ్లికన్ గవర్నర్ రూపొందించిన తీర్మానంలో ప్రస్తుత పరిస్థితుల్లో జాన్సన్ వియత్నామ్ విధానం అన్నివిధాల హేతుబద్ధమైనదని, తాము ఆయనను సమర్థిస్తామని పేర్కొన్నారు.

ఈతీర్మానము వోటింగ్‌కు పెట్టినప్పుడు 12 మంది ఇతర రాష్ట్రాల గవర్నర్లు హాజరుకాలేదు.

దక్షిణ వియత్నాంలో అమెరికా విషవాయు ప్రయోగం

టాస్ వార్తా సంస్థ నిరసన

మాస్కో, మార్చి 18

దక్షిణ వియత్నాం ప్రజలమీద విష వాయువులనూ, రసాయన పదార్థాలను అమెరికా ప్రయోగిస్తున్నదని సోవియట్ వార్తా సంస్థ ఆరోపించింది.

ఆకురుకు హిట్లరు అనుయాయులు కూడా ఇంతటి ధారుణానికి ఒడిగట్టలేదని ఈ వార్తా సంస్థ పేర్కొన్నది. అంతర్జాతీయ న్యాయ సూత్రాలనూ, మానవత్వాన్ని మంటగలుపుతున్నారని ఆరోపించింది.

శాంతిట్టి చర్యలకు పాల్పడినా, పరాభావమే వారికి గతిఅని టాస్ వ్యాఖ్యానించింది.

జోర్డన్‌లో కుంభవృష్టి వల్ల 70 మంది మరణం

మాన్ (జోర్డన్), మార్చి 18

గత వారమంతా జోర్డన్‌లో కురిసిన విపరీతమైన వర్షాలవల్ల దాదాపు 70 మంది చనిపోయారు. 150 మంది ఆచూకీ తెలియకుండాపోయారు. 8 వేల మంది నిరాశ్రయులైనారు. ఇప్పటికీ రక్షణ దళాలు ఆచూకీ తెలియనివారి కోసం గాలింపు సాగిస్తున్నారు.

మన నాయకులు -7

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి-(2)

దివాకరుని వెంకట సుబ్బారావు

గత వ్యాసమందు లగ్నమునుండి గ్రహములు ప్రాప్తించిన ఆధిపత్య, స్థితులచే ఈ జాతకమునకు ప్రాప్తించు శుభాశుభముల వివరించి యున్నాను. లగ్న, చంద్రలగ్నములలో బలముగల స్థానమును లగ్నముగా భావించి ఫల నిర్ణయము చేయవలెనను వరాహర సిద్ధాంతము ననుసరించి చంద్రలగ్నమును లగ్నముగా భావించి గ్రహములకు ప్రాప్తించు శుభాశుభముల తెలుపుచున్నాను.

లగ్న షష్ఠాధిపతియగు శుక్రుడు భాగ్యమందు సామాన్యయోగ మివ్వగలడు. ఇది మకరమగుటచే ఎక్కువ భాగముండును. ద్వితీయ పంచమాధిపతియగు బుధుడు అష్టమమందుండి పాప ఫలముల నివ్వగలడు. తృతీయాధిపతియగు పూర్వచంద్రుడు లగ్నకేంద్రమందుండి శుభ ఫలదాతయైనాడు. చతుర్థాధిపతి రవి భాగ్యభావమందు అధిక యోగకారకుడు. అష్టమలాభాధిపతియగు గురువు దశమభావమందు సామాన్య యోగకారకుడు. సప్తమ వ్యయాధిపతియగు శుక్రుడు రాజ్యభావమందున్నందున యోగకారకుడు. భాగ్య రాజ్యాధిపతియగు శని చతుర్థ కేంద్రగతుడై శుభఫలదాతయైనాడు. తనని కేంద్ర స్థితి అత్యంత రాజయోగవదగు. రాహువు సప్తమ కేంద్రగతుడు గాన రాజయోగవదుడైనప్పటికీ యోగపాపియైనాడు. కేతువు లగ్నమందు శుభుడుకాడు. గాన పైకమమున శుక్ర, శని, శుభగ్రహ, చంద్ర, రవి, రాహువులు శుభఫలదాతలైనారు. జనవశాల లగ్నమగు కన్యకంటె చంద్ర లగ్నమగు వృషభము ఎక్కువ బలము గలిగి యున్నందున ఈ జాతకమందు ఫలముల వృషభమును లగ్నముగా భావించి నిర్ణయించుట శాస్త్రసమ్మతము. జనవశాల లగ్నమగు కన్యనందిగాని, చంద్రలగ్నమగు వృషభము నందిగాని శుభగ్రహ, శని, శుక్ర, చంద్ర, రవులు ఇతర పాపత్వముల విచారించక యోగభావము పక్షు అనుకూల గ్రహములయినందున ప్రమాణాంశమునకు మరల విచారించవలెను, ఈ జాతకునకు ప్రస్తుతము శని మహాదశ. శుభాంతర చంద్రశుక్ర అవధులలో నున్నది. ఈ శుభాంతరము 1966 సంవత్సర ఆగస్టు 29 వరకుండును. అనంతరము ప్రాప్తించు రవి, చంద్ర, కుజాంతరములు గడువగా రాహ్వంతరము, గురుర్వంతరములతో ఈ దశ పూర్తియగును. ప్రస్తుతము విచారణయందున్న పొంగము వాయకత్వకుగుటచే దశాంశ చక్రమును కూడ పరిశీలించవలెను. మంత్రి పదవిలోనున్న వారు మాత్రమే వాయకులని అభిప్రాయ ముండవచ్చును. ఇట్లు చెప్పుట న్యాయసమ్మతము గాదు. అనేక వ్యక్తులు మంత్రిపదవులలో లేకున్నమా, మంత్రి పదవుల పీఠికరించకున్నమా వాయకులుగా నుందురు. మంత్రిత్వ మొందిన మాత్రమున వాయకులుగాని వారలేకులున్నారు. ఉదాహరణకు భారత చక్రవర్తి మహాత్ముడు ఏ రాజయోగ మనుభవించకుండ మండి మన దేశమునకోసం ప్రపంచ మంతటకు ఉత్తమ మార్గదర్శియగు ఏకైక వాయకుడై శాశ్వతకీర్తి నొందినవ అమరజీవి గదా! గాన జాతకులు సమ ఉత్తమ గుణసంపత్తిచే ప్రభావిమావము నొంది వాయకులగుచున్నారు గాని, అమాత్య పదవిచే వాయకులగుటలేదు. ప్రజాప్రభుత్వమందు సహజముగా ప్రజాభిమాన మొందు పురుషులుగాని స్త్రీలుగాని మంత్రులగుట సామాన్యముగా ప్రాప్తించుచున్నందున, ఇట్టి వారు వాయకులుగా పరిగణింపబడుట పరమసామాన్యమైనది. రాజోపు వ్యాసములలో మంత్రిత్వ మనుభవించక వాయకులగు పురుషుల వెరుగగలము.

జనవశాల లగ్నమును కవ్యకు దశాంశ చక్రమును సాధింపగా గ్రహ సంపుటి క్రమము ఈ క్రింది విధమున గాన్పించును.

		కుజ	
బుధ	దశాంశ చక్రము		కేతు
రాహు			లగ్నం
శుక్ర	గురు		రవి చంద్ర శని

ఈ జాతకమందు అదృష్ట స్థానము సింహమందు 6 భాగల 42 నిమిషములు ఈ స్థానమందు ధన, లాభాధిపతియగు బుధుడున్నాడు ఈ లగ్నమునకు షష్ఠ, సప్తమాధిపతియగు శని ధన భావగతుడై వందున సామాన్య యోగమివ్వగలడు. ఈ శని ద్వితీయమందు లగ్న, వ్యయాధిపతుల సంబంధ మొందియున్నాడు. వైద్యవాధ దీక్షిత మతాను సారమున రవి, చంద్రగతుల కవియికవలన "మాదేవ్యగ్నళమాగమే బలమతిల్మా యీనిదేళ ప్రిదో" యలో చెప్పబడి యున్నది పంచమ అష్టమాధిపతియగు గురువు చతుర్థ కేంద్రగతుడై ఈ లగ్నమునకు యోగకారకుడగు శుభ దృష్టినొందుట షష్ఠి సప్తమాధిపతియగు శని దృష్టి నొందుట మధ్యమ ఫల కారణము స్థితి. శుభ దృష్టులచే శుభకరగు గురువు శని దృష్టిచే కొంత పాపమొందినాడు. తృతీయ రాజ్యాధిపతియగు శుక్రుడు పంచమ భావగతుడైనందున యోగమివ్వడు. ద్వితీయ లాభాధిపతియగు బుధుడు సప్తమమందుండి శుభఫలదాత చతుర్థ భాగ్యాధిపతియగు శుక్రుడు రాజ్యమందున్నందున యోగప్రదుడు గాన సామాన్య ఫలదాతయగు శని దశయందు ఉత్తమ ఫలములు గురు, బుధ, శుక్ర అంతరములందు ప్రాప్తించగలవని తెలియుచున్నది. గురు పంచమాధిపతి వ్యయగతుడగు కేతువు శుక్రుడు యోగకారకుడు. ఉపచయగతుడగు రాహువు సామాన్య ఫలకారకుడు ఇందు గురు, బుధ, శుక్ర, కేతులు శుభఫలములకు యోగమునకు కారకులైనారు.

ఈ జాతకునకు ప్రాప్తించిన మహాయోగముల విచారించిన.

1. చంద్రాత్మ ద్వితీయమందు గురుడున్నందున ప్రాప్తించిన సునఫా యోగము చంద్రకునకు గురువు 21 భాగాలందున్నాడు. గాన ఈయోగము పూర్ణముగాదు. క్రమగు యోగము ప్రాప్తింపవలెనన్న 30 భాగల వ్యవధి యుండవలెను ఈ యోగ ప్రభావముచే విద్యాధిక్యత, కీర్తి సత్కుటుంబము రాజవల్లభత్వము కీర్తి, ప్రఖ్యాతి, రాదితులాభ, ధనము ప్రాప్తించును. చంద్రాత్మ చతుర్థమందు శనియున్నందున ఈ యోగము ప్రాప్తించునది వేరొక మతము. ఈ యోగ విషయక సర్వ వివరము వాచే ప్రచురింపబడిన మహాపురుషాది యోగములను గ్రంథమందు గానవగును.

2. శకటయోగము:- చంద్రరాశి నాధుడగు శుక్రుడు, చంద్ర నక్షత్ర గతుడగుట వలన ప్రాప్తించినది. రెండవ మత ప్రకారము గురునకు చంద్రుడు వ్యయమందున్నందున ప్రాప్తించినది. గాని ఈ యోగము చంద్రుడు వృషభగతుడగుటచే భంగపరుపబడినది. ఈ యోగఫలములగు ఆటంకములు ఈ జాతకునకు కొలది ప్రమాణమున ప్రాప్తింపగలవు.

3. అమల యోగము:- లగ్నాత్తు దశమ భావమందు శుభ గురుడున్నందున ప్రాప్తించినది. ఈ జాతకమందు గురునకు లగ్నమునకు 94 భాగల వ్యవధి యున్నది. ఈ యోగ ప్రభావముచే కీర్తి, సంపద, రాజ పూజ్యత, ప్రాప్తించినది. ఈ యోగజాతకులు దాతలు. భోగులు, బంధుజన ప్రియులు పరోపకారకులు, కీర్తిమంతులు.

4. రవికి ద్వితీయమందుకుజుడున్నందున ప్రాప్తించినది. సనాఫ పాపియగు కుజుడు, అధివత్యముచేపాపియైనందున ఈ యోగ ప్రభావము నొందు జాతకులు పరదూషణ చేయుదురు. అందహీనులు, కృత్రిమ స్వభావము గల వారు. ఈ జాతకమందు కుజుడు ఉచ్చ నొందినందున ఈ జాతకుడు ధనవంతుడయి రాజతుల్యుడగును- ఈ యోగ విషయక ఫలములందు ఖుషి సాంప్రదాయమున భిన్న భిప్రాయములు ఉన్నవి.

5- శుభగ్రహములు కేంద్రగతులు కాగా, షష్టాష్టకములు గ్రహవర్జితములయిన ఈ యోగము ప్రాప్తించుట ఒక మార్గము. ఈజాతకమందు గురుడు కేంద్ర మందుండ, 6, 8 స్థానములు గ్రహవర్జితములు గాన ఈ యోగము ప్రాప్తించినది. ఈ యోగ ప్రభావముచే భాగ్యము, విద్య, కేజో యశస్సులు ప్రాప్తించును. ఈ జాతకులు కాముకులు, పరస్త్రీలోల యందాసక్తి గలవారు.

6, మృదంగ యోగము:- ఉచ్చ గ్రహస్థిత అంశనాధుడు, కేంద్రకోణములగు ఉచ్చ, మిత్ర, స్వక్షేత్రములందు బలవంతుడయియున్న ప్రాప్తించును. ఈ జాతకమందు ఉచ్చనొందిన చంద్రకుజులు సవాంశయందు సింహగతులు. సింహనాధుడగు రవి లగ్న కేంద్రమందు మిత్ర క్షేత్ర వర్తిగాన ఈ యోగము ప్రాప్తించినది. ఈ యోగప్రభావముచే ఈ జాతకుడు యశస్సు, కీర్తిగల రాజతుల్యుడగును.

7. పారిజాత యోగము:- కుజ, గురు, శుక్రులు సప్తవర్గునందు రెండు స్వక్షేత్రములందు స్థితి నొందినందున ఈ గ్రహములు పారిజాతాంశ నొంది తప్పు మేకత్వమ్యక్ - మేకమ్యక్ -శ్లో॥ 8వపాదం- "లక్షణ మేకత్వమ్యక్ ప్రోక్తం" 112వపేజీ 4వశ్లోకం 1వపాదం ద్వ్యేమ్ని అని తప్పులకింద పేర్కొనబడినది. కాని శ్లోకములో "చంద్రాద్వ్యేమ్ని" అని యున్నది. ఇప్పట్టున

"గురువ! సలాము మిమ్ముననకూడదుగాని యథార్థమార్గనం చరణము చెల్పు మజ్జకను చాటక యుడినసంతెచాలు"అని దువ్వూరిరామిరెడ్డి ఉమర్ ఖయామ్‌లో అన్న వాక్యము జ్ఞప్తికి వస్తున్నది. పాఠకులకు జ్ఞామోహము కలుగకుండునట్లుగా వీరు జాగ్రత్త తీసికొనియుండవలసినది. రాజోపు గ్రంథముయందు స్థాలిత్యము లేకుండునట్లు చూచుకొనగలరని మన మనవిచేయుచు. మహాసాగర మైన జ్యోతిశ్శాస్త్రమున ఇది యొక తరంగము. ఈవిధముగానే వీరు ఒక్కొక్క విషయమున ఒక్కొక్క గ్రంథముగా ప్రకటింపబడినట కొనియాడ దగినది.

రాష్ట్రీయ పంచాంగము

శకసంవత్సరము 18 8

(96...67 ఎ.డి)

రచయిత: దైవజ్ఞ శిరోమణి

బిజుమళ్ళ మాధవశర్మ

సిద్ధాంతి మైలారుగడ్డ

ప్రకాశకులు: ది డైరెక్టర్ జనరల్ ఆఫ్ అబ్జర్వేటరీస్, లోదీరోడ్, న్యూఢిల్లీ వారి తరపున ది మేనేజర్ ఆఫ్ పబ్లికేషన్స్ సివిల్ లైన్స్, ఢిల్లీ, పేజీలు 166, వెల 25 పైసలు

ఇందు పి ఆర్. కృష్ణారావు డైరెక్టర్-జనరల్ ఆఫ్ అబ్జర్వేటరీస్: గారి 7 పేజీల ఉపోద్ఘాతము. 4 పేజీల పంచాంగ వివరణము (గ్రంథకర్త కృతము) గలవు. ఇది పరాభవ సంవత్సరదృక్సిద్ధ పంచాంగము. ఇందు 8 రోజులకొకసారి నిరయన సిద్ధాంతము ప్రకారము చేయబడిన గ్రహస్పుటములు కలవు. అని శక తేదీల నమనరించియున్నవి. గ్రహోదయాస్తమయములు, పక్షములు గ్రహముల రాశి నక్షత్ర ప్రవేశములు వివరముగా పథకములలో చూపబడినవి తిథి, వార, నక్షత్ర, యోగ, కరణములు వేఱయిదు అంగములు దృక్సిద్ధతి ప్రకారం ఇందు చూపబడినవి. మే 20 శుక్రవారము సాయంత్రం గం-4-18-36సెకనులకు సూర్య గ్రహణమువట్టి గం-5-34-06 సెకనులకు విడుచును. ప్రతిఅంశము ఫిగర్ అండ్ ఫేక్ట్‌కు పరిపోవునట్లు గుణించబడినది.

జ్యోతిర్మయి

(కవితా సంకలనం)

ప్రతులకు:-జ్యోతిర్మయి సాహిత్య సాంస్కృతిక సమితి వనపర్తి మహబూబ్‌నగరజిల్లా

పు: 80 వెల: రు. 2/-.

తెలంగాణలోని కోటికి పైగావున్న తెలుగు గుండెల్లో సాహిత్య-సాంస్కృతికి పునర్వికాసం ఎంతగానో జరుగవలసిన ఈతరుణంలో క్రమంగాఇక్కడి జిల్లాలలోనుండి కొన్ని దీపాలు వెలుగుతున్నాయి. సాహిత్య - సాంస్కృతిక సమితుల ద్వారా ఆయా ప్రాంతాల్లో చైతన్య పునశ్చేతనం యువకులుకృషిచేస్తున్నారు. ఇంతకుపూర్వం నల్లగొండ, మెదక్ ప్రాంతాల నుండి కవితా సంకలనాలు వెలువడ్డాయి. ఇప్పుడు మహబూబ్‌నగర్ జిల్లానుండి మరొక దీపం వెలిగింది.

ఆ దీపమే "జ్యోతిర్మయి" రూపములో ప్రగతికి దారిచూపే ఆశయాలతో-విశ్వాసంతో ఉద్భవించింది. ఈ సంకలనంతోపాటు ఆ ప్రాంతాలలో ఆ సంస్థ ఆశయాల ఫలసిద్ధికోసం ఇక చూడవలసివుంది.

ఈసంకలనంలో పద్య, గేయ వచన, కవితాలు వున్నాయి. సాహిత్యంలో స్థిరపడిన కవులతోపాటు కొత్తగా గొంతులువిప్పి ఏమిచెప్పాలనే ఆరాటముతో ఆతృతపడుతున్న వారు వున్నారు-

ఒకరకంగా నేడు జడత్వం ఆవహించిన పద్యకవితా ప్రక్రియలో ఇందులోని ఒకరిద్దరు కవులుతప్ప అందరు అదే పాతధోరణి కవిత్వంలో చెబుతున్నారు.

"హృదయాంజలి"లో శ్రీరంగాపురం శేషాచార్య శ్రీరాజశేఖరరావు మకుటంతో భక్తుని దీనావస్థను "నీరు పేదక; శిథిలంబు నా గృహము ..." అని హృద్యంగమంగా చెప్పారు.

"కవి!" లో శ్రీ గడియారం రామకృష్ణశర్మ.

"కొత్త రాజ్యాంగంబు గురిగుచ్చి యున్న పెత్తన దారిని భేదించనేలే! నళ్ళగవసు వర్ణనములు కావు, విశ్వ మంగళము నీ విహిత కర్మంబు" అని మాతన వ్యవస్థను ఆహ్వానిస్తున్నారు.

"కవి"లో శ్రీ గొట్టిముక్కలకృష్ణమూర్తి కవులు "ఇతకుదెరువులై జేజరించిచో అది వల్లకాడ"ని అంటున్నారు. "పంచదారతరాల్ చేర్చి, పర్చి, కూర్చగలుగు కంపోజిటరు"కూడా కవిగా దా అని ప్రశ్నిస్తున్నారు. వాళ్ళంతా కవులు ఎట్లాగు కారు కాని "తెనుగు కవి కుమారున్ని" నిందలేదానికి ప్రాచీన గ్రంథాలు, కవులపేర్లు తెస్తే ప్రయోజనం లేదు. కళ్ళ ముందున్న వాస్తవిక జీవితమే అతన్ని మెల్కొల్పాలి.

పద్యాలు ప్రాసిన కవుల్లో శ్రీ చెన్నమరాజు కొండల్‌రావు, శ్రీవల్లా నారాయణశర్మ శ్రీకె.యస్. లక్ష్మారెడ్డి, శ్రీ టి. రామకృష్ణారెడ్డి, శ్రీ సయ్యదుపాషా, శ్రీవి మురళీకృష్ణ, బి. వీరభద్రయ్య, శ్రీ పెరవలిగయ్యశాస్త్రి, శ్రీబుర్గులరామకృష్ణారావు, శ్రీ కప్పగంతుల లక్ష్మణశాస్త్రి, శ్రీ కేశవపంతులనరసింహశాస్త్రివున్నారు.

"రక్తగంధం"లో శ్రీ ముకురాల రామారెడ్డి ఉద్యోగంతో.

"తమ్ముడను వానిరక్తనాళమ్ములందు కణము కణమున తేటగంగమ్ము గలదు అమ్మ తోడుర, వీని కోళమ్ము నందు దమ్ముదమ్మున రిమాచమ్ముగలదు"

అని తన పోదరుల అసలు రూపాన్ని వర్ణిస్తున్నారు. హిందూ-ముసల్మాను అంతర్వాలను చూపుతున్నారు.

గేయాలు ప్రాసిన కవుల్లో శ్రీ కోట్ల సంపత్‌రావు తమ "విశ్వసారధ్యం"లో ఉపుతో - భావావేశంతో నవ శకానికి నీరాజనాలిస్తున్నారు.

శ్రీయుతులు బి.రక్త య్య, వి. రాంరెడ్డి, డాగోజీరావు "హామర్", కె. రామచందర్ జీరావు, గంపలజయ జోసెఫ్, చౌదూరి గోపాలరావు, డి. వరహారిరావు. శివిరెడ్డి సత్యం, తమ గేయాల్లో భక్తి, దేశప్రేమ, ప్రియురాలిపై ఆవేదన వెలిబుచ్చారు.

ఆధునిక కవిత్వంలో కొందరు తమను తాము వెతుక్కొంటూచుట్టూవున్న లోకాన్ని అంతర్ దృష్టితో వెతికి భావాలను వ్యక్తీకరించ యువకవులు ఇందులో వున్నారు. "కాంతి చక్రం"లో శ్రీ పాళం చెన్నకేశవరెడ్డి వేటితరం ఆవేదనతో "చిన్న భావ సంఘర్షణ వక్రత్వంకోసం తపనపడ్డారు.

"బాల్యం"లో శ్రీ సి. మహాదేవ్ బాల్యజీవితంలో, యవ్వనంలో చుట్టూ కనపడుతున్న జీవితానికివున్న భేదాన్ని చూసి ఆశ్చర్య పోతున్నారు "సాదామిని"లో శ్రీ దేవన్నగారి శ్యామసుందర్ ప్రియురాలికోసం చెందిన తపనను వర్ణన సారుప్యంలో చూపుతున్నారు.

వచన కవిత్వం వ్రాసిన వారిలో శ్రీ ఇరివెంటి కృష్ణమూర్తి, శ్రీ బి. వీరభద్రయ్య, శ్రీ జి. హరగోపాల్, శ్రీ పి. సి. నరసింహారెడ్డి, శ్రీ ఎన్. వీరాంజనేయులు, శ్రీ సదుర్లగోపాల్, శ్రీ ఎస్వీ రామారావు వున్నారు.

"జ్యోతిర్మయి" సంస్థ వారు తమ వచ్చే రెండో సంకలనంలో పరణతి చెంది, గుండెలకు హత్తుకునేకవిత్వాన్ని అందిస్తారని ఆశిస్తున్నాము.

నవజీవనం

(నాటిక)

రచన: శ్రీఎంరంగ కృష్ణమాచార్యులు.

పు: 88 వెల: 80 పైసలు.

ప్రచురణ: మెదకు జిల్లా రచయితల సంఘం ఆందోలు.

మెదకు జిల్లా:

మహనీయ ప్రెంచిరచయిత విక్టర్ హ్యుగో రచించిన ప్రఖ్యాత నవల "లేమిజరబల్" ఆధారంగా నార్మన్ మాక్కిన్నల్ "దిమిషన్స్ కొండల్ స్టిక్స్" అనే నాటికను రచించారు- దీనికి స్వేచ్ఛానుసరణమే "నవజీవన" మని రచయిత వాక్రుచ్చారు.

ఈ నాటిక సాంతంచదివిన తరువాత దీనికి ఆధారం ఒక హిందీ నాటిక వున్నట్టు తోస్తున్నది. మహాదాను హిందీ ప్రచారసభవారు ప్రచురించిన "చార్ ఏకాంకియా" అనేదానికి దీనికి మొదటి-చివరిదృశ్యాలు మినహాయిస్తే చాలా సామ్యాలు వున్నాయి.

నాటికలో వచ్చేపేర్లు ఏడో 18వ శతాబ్దానికి చెందినవిగా వుంటే, సన్నివేశాలు- మాటలు ఈ నాటివిగా వున్నాయి. జేల్ ఇన్స్‌పెక్టర్ చివరి దృశ్యము పోలీసుతో ఆర్డర్-రైట్ అలెటర్న్, క్విక్ మార్చి అని మిలిట్రీకవాతుచేయించడం,జాతాలుడు ప్రసూనతో పశ్చాత్తాపంతో కాకుండా మరీ హద్దుమీరి సహజానికి విరుద్ధంగా ప్రవర్తించడం, నాటిక కృత్రిమత్వానికి తార్కాణం.

జ్ఞానజ్యోతి

(నాటిక)

రచన: శ్రీ కె. వీరమల్లయ్య గౌడు.

పు. 22 వెల: 0.75

ప్రతులకు: మంజీరా కళానికేతన్ సంగారెడ్డి.

మెదకుజిల్లా

"దేవుడున్నాడు" అని నిరూపించి విద్యార్థులలో ఆస్తిక్య భావాన్ని పెంపొందించే ఉద్దేశ్యముతో శ్రీ కె. వీరమల్లయ్య గౌడు ఈ చిన్నవాటికను రచించారు.

నాటిక ఇతివృత్తం చారిత్రకం- ఆర్యర్ దర్బార్‌లో ఆ కర్ భగవంతుడి గురించి మూడుప్రశ్నలువేస్తాడు. భగవంతుడు ఎక్కడవున్నాడు? ఎవుడు కనవడును? ఏమిచేయును? ఈ ప్రశ్నలకు చివరలో బీర్‌బల్ మనుమడు జ్ఞానప్రకాశ్ తెలివితో ఉదాహరణాత్పూర్వకంగా జవాబిస్తాడు.

ఈ ఆశయాన్ని నిరూపించడ కథా రచయిత 12 పుటలను మాత్రమే వినియోగించి ప్రదర్శనలో మట్టుకు దర్బారు- నృత్యం మొదలయిన వాటికోసం విద్యార్థులను యాతన పెడుతున్నారు.

స్వీకారం

శ్రీ కంచర్ల గోపన్న

చరిత్ర

(పారికథ)

రచన: శ్రీ పైడిపాటి సుబ్బారావు భాగవతార్

పు. 48 వెల: రూ 1.

ప్రతులకు: శ్రీనివాస పబ్లిషేషన్సు వరంగల్ గూడెం, మచిలీపట్టణము.

ఆదిత్య హృదయం

పు: 36 వెల: 1-50

ప్రతులకు: యోగానంద రత్న యశ్వంత సిద్ధా, జాన్ రోడ్, సికింద్రాబాదు- 2526.

ఈనెల 8వ తేదీన రవీంద్రభారతిలో నృత్య ప్రదర్శనల ఇచ్చి సోవియట్ కళాకారుల బృందముతో రాష్ట్ర సమాచార కార్మికశాఖ మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి.

గోలకొండ గ్రంథాలయము

మహాపురుషాది యోగము

రచయిత: శ్రీదివాకరుని వెంకటసుబ్బారావు

ప్రచురణ: శ్రీవేంకటేశ్వరజ్యోతిష గ్రంథమాల, 8వ లైను, ఆరండల్‌పేట, గుంటూరు -2; ప్రాప్తిస్థానము వెంకటాచారి అండ్ కో, పేజీలు 288వెల రు.5-00

ఆనలుజోతిశ్శాస్త్రము "వత్స తమవిగోపితం" అని చెప్పబడినది. శాస్త్ర హృదయము నిగూఢమైనది. చెప్పిన ఫలితములు అనుభవముచే ఋజువగుటయే దీనిసిద్ధాంతము. అనుభవము యొక్క సారమేశాస్త్రము.

మహాపురుషాదియోగములు అను ఈ గ్రంథమున శ్రీ దివాకరుని సుబ్బారావు ప్రాచీనజ్యోతిషుల సూక్తులను ఒకచోటికి తెచ్చి వారి అభిప్రాయ సామ్యమును ప్రకటించి ఆయాయోగముల వివరణ జనసామాన్య మునకు అందుబాటుగా ఉండునట్లు వివరించిరి. కాని గ్రంథముద్రణలో దోషములు అధికము శ్లోకములలోను తదివరణములయందును తప్పులు కుప్పలుకుప్పలు, "నటవిటగాయకగడీక. జ్యౌతిషముఖ కందరాజియతిసమ్య:॥ వైయాకరణ కిరాతాదవశబ్దమృగాంకాయాంతి సంతసా:॥ అని పూర్వులు పేర్కొనియేయున్నారు. ఎందువల్ల నంటే నవీనులు శాస్త్రికదృష్టితో అపభ్రష్ట రూపములు ప్రయోగించవారంభించిరి ఉద,"ధర్మేకర్మేచ.... అని ఎత్తుకుంటారు. జ్యోతిశ్శాస్త్ర సందేశము ప్రకారము ధర్మే అనగా గ్రహగతులు తొమ్మిదవ రాశిలో అనిఅర్థము. కర్మేఅనగా పదవరాశిలో అని వారిఅభిప్రాయము, సప్తమి ఏకవచనము కర్మణిఅని ఉండాలా కర్మే అని యుండవలెనా వారికి అక్కర లేదు.

5వ పేజీ వైద్యబాధ దీక్షితులు: శ్లోకమూడవపాదములో చివర' జీవాత్రిధ్వనీ" అనుటకు "జీవార్ధన" అని యున్నది

6వపేజీలో- పరాశరుడు: "వేదిశ్చాంత్యగతైర్గ్రహైర్ధ విణగైర్లేఖేశ్వరాంశాంతో జ్జీవతి" అనియున్నది సూర్య యోగములు అనే ఈ శీర్షికకింద వేళ, వాని ఉభయచరి యోగములు అని పేర్కొని ఈ శ్లోకమును ఉదాహరించి యున్నారు దీనికి వీరిచ్చిన వివరణము (87వ పుట) చంద్రేతర గ్రహములు రవికి న్యాయమందున్న వేళ యోగము, ధనమందున్న వాసి యోగము. అనిపేర్కొన్నారు శ్లోకములో వేసి అని ఒకచోట వేళ్ళుని మరొకచోట ఉన్నది. వాసిఅనే పదమేలేదు.

వీటికంటె ఆశ్చర్యకరమైనది తప్పుల పట్టిక. 82వ పేజీ 8వ శ్లోకము 2వ పంక్తి

తప్పు	ఒప్పు
వారు గాన వీరలు బలాధికులవి గ్రహింపవలెను-	లగ్నాధిపతి స్థితి రాశి నాధుడగు శుక్రుడున్న అంశనాధుడగుకుజులలో కుజుడు ఉచ్చనందు, గురువు కేంద్రమందున్నందున ఈయోగము ప్రాప్తించినది. గాన ఈ జాతకుడు జీవిత మధ్యాంతములందు సుఖంప గలడు- రాజపూజ్యుడు. దయగలవాడు. పైయోగముల సంపూర్ణ వివరములు, మహాపురుషాది యోగములను గ్రంథమందు గానవగును.

(సశేషము)

నవయుగవైతాళికుడు రోమారోలా

ఎఫ్. నర్కిర్యర్

1915 సెప్టెంబరు నెలలో, మొదటి ప్రపంచయుద్ధం నుంచి తీరుగా జరుగుతున్న సమయంలో ప్రఖ్యాత విప్లవకర పత్రికా రచయిత అయిన కర్పిన్‌స్కీకి లెనిన్ ఒక జాబు వ్రాశారు. కర్పిన్‌స్కీకి లెనిన్ అంతకుముందు సైనిక తత్వాన్ని అందిస్తూ రామాలోలా వ్రాసిన కొన్ని వ్యాసాలను పంపారు. అవి ఆయనకు అందలేదని తెలిసి అందుకు తమ ఆందోళనను లెనిన్ ఆ లేఖలో వ్యక్తపరిచారు. ఆ లేఖలో లెనిన్ ఇలా వ్రాశారు. "నేను పంపిన వ్యాసాలను మీరు లేనప్పుడు మీ తరపున మరెవరైనా తీసుకున్నారా ఏ సంగతీ తెలుసుకొని నాకువ్రాయండి మీకవి అందివుండకపోతే వాటి ప్రతులను తిరిగి పంపడానికి ప్రయత్నిస్తాను. మీకోసం వాటిని సేకరించడానికి నా శాయాశక్తులా ప్రయత్నిస్తాను. నాదగ్గర నున్న ప్రతులుపోతే వాటిని మళ్ళీ కొని అయినా పంపుతాను. ఒకవేళ ఆ ప్రతులన్నీ అమ్ముడుపోయి అవి బజారులో దొరకకపోతే ఏగ్రంథాలయానికి వెళ్ళి అయినా వాటి నకళ్ళు తీసి పంపుతాను."

రోమారోలా వ్రాసిన ఆ వ్యాసాలు స్విట్జర్లండు పత్రిక అయిన "జర్నల్ దిజినీవా"లో ప్రకటింపబడ్డాయి. అయితే లెనినుకు ఆ వ్యాసాలపట్ల అంత ఆసక్తి ఎందుకు? యూరపు ఖండంలో కెల్లా ప్రపంచ యుద్ధాన్ని వ్యతిరేకించిన మొట్టమొదటి రచయిత రామాలోలాయేనన్న విషయాన్ని మనమెన్నడూ మరువకూడదు. ప్రఖ్యాత ఫ్రెంచి రచయిత, ప్రజానాయకులు అయిన రామాలోలా శతజయంత్యుత్సవం ప్రపంచమంతటా జరుపబడుతోంది. మొదటి ప్రపంచ యుద్ధం ప్రారంభమైన అర్ధశతాబ్దం తరువాత యీ జయంత్యుత్సవం జరుగుతోంది. అందుచేత మన ఆలోచనలు, మానవజాతి సేవకే తన జీవితాన్ని అంకితం చేసిన మహా రచయిత వైపుకే మరలుతాయి. ఆయన జీవితమంతా మానవుని పట్ల గాఢమైన ప్రేమతోనూ, యుద్ధంపట్ల తీవ్రమైన ద్వేషంతోనూ నిండివుంది.

మానవతయే ప్రధానం

రోమారోలా జీవితంలోనూ, రచనలలోనూ ప్రధానాంశం మానవతయే. అదే ఆయనకు బలాన్నిచ్చేది. కాని ఒక్కొక్కప్పుడది ఆయనలో కొంత బలహీనతను కూడా కలిగించేది. దాని మూలముగా ఆయన ఒక్కొక్కప్పుడు కొన్ని భ్రమలలో పడిపోయేవాడు. ఆ భ్రమలే ఆయనను, సాంఘికపోరాటమనే మహా ప్రవాహం నుంచి మరలి పెడత్రోవలకు పోయేటట్లు చేసేవి. కాని మానసికంగా వచ్చే పూగిసలాటలు ముఖ్యం కాదు. రామాలోలా అనుసరించిన మార్గం లెనిను అనుసరించిన మార్గంలో కలిసింది. "ఆయన ఆధ్యాత్మిక రూపం ప్రజల హృదయాలలో ఆయన ప్రతిష్ఠి వుండగానే హత్తుకుపోయింది. ఎన్ని శతాబ్దాలైనా అది చెరిగిపోదు."

1917 మేనెలలో రోమారోలా స్వాతంత్ర్యం పొందుతూన్న, స్వేచ్ఛ పొందుతూన్న రష్యాకు తమ అభినందన సందేశాన్ని పంపారు. దూరదృష్టి గల అయన, అక్టోబరు విప్లవం విజయం పొందుతుందని తెలుసుకున్నారు. 1917 డిసెంబరులో ఆయన తమ డైరీలో రష్యన్ విప్లవాన్ని గురించి ఇలా వ్రాసుకున్నారు. "యూరపుఖండ భవిష్యత్తుకు ఇది ఒక నిర్ణయాత్మకమైన సంఘటన: రష్యనువిప్లవంలో కొన్ని విషయాలతో రోలా అంగీకరించక పోయినప్పటికీ సోవియట్ రష్యాకు ఆయన నిజమైన మిత్రులుగా నేవున్నారు. "సోవియట్ యూనియను నుంచి మనల నెవరూ వేరుచేయజాలరు"అని ఆయన ప్రకటించారు.

అభివృద్ధి నిరోధక తత్వానికీ, ఫాసిజానికీ తీవ్ర వ్యతిరేకి అయిన రామాలోలా, సాకో, వాన్‌జెట్టి, గ్రామ్సి, కేల్మను, దిమిత్రోవ్‌లను సమర్థించారు. నేటి శాంతి ఉద్యమానికి ఏకామవులుగా నిలిచారు హెచ్పీ బార్బూస్‌తో కలసి ఆయన 1931లో అమ్‌స్టర్‌డామ్‌లో అంతర్జాతీయ యుద్ధ వ్యతిరేక మహాసభను ఏర్పాటు చేశారు.

సాల్వాడార్ రాగిగనుల్లో కార్మికులు-పోలీసుల మధ్య ఘర్షణ

5 గురి మరణం, 35 మందికి గాయాలు

శాంటిగో (చిలీ) మార్చి 13

ఉత్తర ఎల్‌సాల్వాడార్ రాగిగనుల్లో జరుగుతున్న కార్మికుల సమ్మెలో నిన్న కార్మికులు పోలీసులు, సైనికులతో ఘర్షణపడ్డ ఫలితముగా 5 మంది కార్మికులు చనిపోయారు. 35 మంది తీవ్రముగా గాయపడ్డారు.

ఈసమ్మె ఒక రకంగా ప్రభుత్వాన్ని కూలదోయడానికి వేసిన పథకమని నిన్న బెలివిజనులో మాట్లాడుతూ చిలీ అధ్యక్షులు ఆరోపించారు.

నిన్న 30 నిమిషాల పాటు జరిగిన ఘర్షణలో 1,300 కార్మికులు తుపాకులతో 80 మంది పోలీసులు, సైనికులను చుట్టుముట్టారు. సైనికులపద్ద మెషీనుగనులు వున్నాయి. గని కార్మికుల సంఘం చట్టవిరుద్ధముగా సమావేశము జరిపిందని పోలీసులు సమావేశాన్ని చెదరగొట్టడానికి ప్రయత్నించినపుడు ఇద్దరు పోలీసులు గాయపడ్డారని రక్షణ మంత్రిత్వ శాఖ ప్రకటించింది.

అధిక వేతనాలకోసం ఇక్కడి గనులలో పనిచేస్తున్న 10 వేల మంది కార్మికులు రెండు వెలలనుండి సమ్మె చేస్తున్నారు, అయితే 5 రోజుల క్రితం 3 వేల మంది కార్మికులు పనిలో చేరారని ప్రభుత్వం ప్రకటించింది, కాని మళ్ళీ కార్మికులు నిన్న సానుభూతి పూర్వకముగా సమ్మెలో పాల్గొన్నారు.

భూదాన యజ్ఞ బోర్డు

హైదరాబాదు, మార్చి 13

భూదానయజ్ఞ బోర్డుకు రివిన్యూ మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భంలో ప్రసంగిస్తూ బోర్డు ఉపాధ్యక్షులు శ్రీఎమ్మెత్తల కే

అగ్రస్థావరాలలో వసంతాగమనం

హిమాలయా పర్వత శ్రేణులలో అగ్రస్థావరాలలో విధులు నిర్వహిస్తున్న సైనికులకు వసంతాగమనము అత్యంత ఆనందదాయకము. ఉజ్వలంగా వెలాశించే సూర్యుడూ, సూర్యకిరణాల వేడికి కరగిపోయే మంచు, వెచ్చని శావకమం, కొత్త చిగుళ్ళతో ఆకర్షణీయంగా కనపడే చెట్లు సుదీర్ఘమైన శీతాకాలపు అగచాట్లనుంచి విముక్తి కలిగించి సైనికులకు మానసికంగానూ, భౌతికంగానూ ఎంతో ఆహ్లాదాన్ని కలిగిస్తాయి.

మంచుతో కప్పబడి, రాకపోకలు దుస్సాధ్యంచేసే హిమాలయా పర్వత కనుమలు వసంతాగమనముతో తిరిగి రాకపోకలకు సుగమమవుతాయి. సైనికులకు అత్యంతావసరమైన వివిధానేక సరుకులను చేరవేసే మోటారు శకటాలు తిరిగి తెరిచిపోతులా తిరగడం ప్రారంభిస్తాయి. పర్వత ప్రాంతాలలో సైనికుల మనుగడకు యీ సరుకులెంతో అవసరం. సైనికులకు అంతకంటే హర్షదాయకమైన అంశం శీతాకాలంలో మంచుకారణంగా అగ్రస్థావరాలకూ, బయటి ప్రపంచానికి తెగిపోయిన అనుబంధము వసంతంలో పునరుద్ధరించబడడం.

హిమాలయాలలో రక్షణనిధులు నిర్వర్తించే సైనికుల జీవితం కష్టభూయిష్ట మనడంలో సందేహము లేదు. రక్తం గడ్డకట్టే అత్యున్నత ప్రాంతములో ఎముకలుకొరికే చలిలో సైనికులు తమ దైనందిన విధులు నిర్వహించడం తేలికకాదు. అయితే వారికి యిచ్చిన శిక్షణ ఫలితంగా తగు జాగ్రత్తలు వహిస్తూ వారు తమ జీవితాన్ని వీలైనంత సుఖవంతం చేసుకుంటారు. వాతావరణం మరీప్రతికూలముగా వుంటే తప్ప సాధారణంగా వారు సదా బయట ఎదో తమ పని చేసుకుంటూనో లేదా ఆటలు ఆడుకుంటూనో కాలంగడుపుతారు. ఉదయభానునికిరణాలు హిమాలయ పర్వత శ్రేణులపై ప్రతిఫలించగా వెల్వడే ధవళకాంతులతో మన సైనికులు తమ శిబిరాలలో నుంచి బయటకు వస్తారు. సైనికశిక్షణ, విద్యాశిక్షణ ముగించుకొని గస్తీ విధులనిర్వహణకు బయలుదేరుతారు. హిమపాతం కారణంగా వచ్చే వ్యాధులను నివారించేందుకూ, ఎదుర్కోవలసివచ్చే సమస్యలను అధిగమించేందుకూ గత కొద్ది సంవత్సరాలలో అనేక చిట్కాలు మన సైనికులు నేర్చుకున్నారు. అయుధాలూ, మందుగుండు సామగ్రి, యితర సాధన సామగ్రిలూ, యినికూడా చెడిపోకుండా వారు జాగ్రత్తలు తీసుకోవడ మెలాగో వారికి నేర్పారు యంత్రాలూ, వారలు మీట నొక్కగానే పని చేసేటట్టు చేయడ మెలాగో కూడా వారికి తెలుసు.

హిమప్రాంతంలో యంత్రాలూ, యితర సాధన సామగ్రిలూ చెడిపోకుండా చూడడంతో సరిపోదు. వాటిని వాడుకచేసే సైనికులు హిమ సంబంధ వ్యాధులకు గురికాకుండా సదా ఆరోగ్యంతో శక్తిమంతులుగా వుండేందుకు వీలుగా తగు జాగ్రత్తలు తీసికోబడుతున్నాయి. ఆ వాతావరణంలో వారికి అనువైన భోజన సదుపాయాలు చేయబడుతున్నాయి. విశేష హిమపాతం కారణంగా వారు బయటకు రాలేని సమయాలలో వారు యీ పత్రికా, ఆ పత్రికా తిరిగేస్తూ వుంటారు. లేదా రేడియో దగ్గర కూర్చుని ఏవో కార్యక్రమాలు వింటూ కాలక్షేపం చేస్తూవుంటారు. ఎప్పటికప్పుడు తాజా ప్రపంచ వార్తలు తెలుసుకుంటూ వుంటారు.

పర్వతప్రాంతాలలో మనుగడ, పర్వత యుద్ధతంత్రం వీటితో మన సైనికులకు గత కొద్ది సంవత్సరాలలో గట్టి శిక్షణ యిచ్చారు. అది వారికిప్పుడెంతగానో ఉపయోగపడుతూ, చల్లని కొండలలో వారి జీవితానికి వెచ్చదనాన్ని సమకూరుస్తోంది-

---

క్రమశిక్షణయే విద్యార్థుల వికాసమునకు దోహదకారి

హాయ్యరు సెకండరీ స్కూలు వార్షికోత్సవసభలో మంత్రిణి శ్రీమతి సదాలక్ష్మి ఉద్బోధ

సిద్దిపేట, మార్చి 18

8-3-66 న స్థానిక ప్రభుత్వ హాయ్యరు సెకండరీ స్కూలు వార్షికోత్సవము వైభవముగా జరిగినది. సభకు సాంఘిక సంక్షేమశాఖామంత్రిణి శ్రీమతి సదాలక్ష్మి అధ్యక్షత వహించారు. వందేమాతరం పార్థనతో సమావేశము ప్రారంభమైనది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ వి. రామచంద్రరావుగారు మంత్రిగారికి, ముఖ్యఅతిథులకు స్వాగతము పలికి పూలమాలాలంకృతులు గావించిరి. తదుపరి ప్రధానోపాధ్యాయులు వార్షిక నివేదికను సమర్పించుచూ ఈ సంవత్సరము పాఠశాల సాధించిన అభివృద్ధి కార్యక్రమములను వివరించారు. మరియు పైన్సు ఉపాధ్యాయుల కొరతను మంత్రిగారి దృష్టికి తెచ్చిరి. శ్రీ పి. వి. రాజేశ్వరరావు మంత్రిగారిని గురించి పరిచయ వాక్యములు చెప్పి జిల్లాలో పెద్ద పట్టణమైన సిద్దిపేటలో హరిజన హాస్టలు ఒక్కటే ఉన్నదనియు ఇంకా కొన్ని హాస్టళ్ళను నెలకొల్పవలసినదిగా మంత్రిగారిని కోరిరి.

శ్రీ టి. వి. నారాయణగారు సిద్దిపేట హాయ్యరు సెకండరీ స్కూలు పురోభివృద్ధిని ప్రశంసించుచూ మాట్లాడిరి.

శ్రీ ఐ. లింగయ్యగారు మాట్లాడుచూ నేటి విద్యావిధానమువలన వృత్తులకు ప్రాముఖ్యముతగ్గి నిరుద్యోగము ప్రబలుచున్నదనియు, విద్యార్థులు తమ తమ వృత్తులను అవలంబించి జాతివికాసమునకు తోడ్పడవలసినదని ఉద్బోధించిరి. విద్యార్థి సాంస్కృతిక సంఘ కార్యదర్శి శ్రీ ఎన్. ప్రతాపరెడ్డి సాంస్కృతిక కార్యక్రమాల వివరాలు వివరించి నివేదికచదివిరి. మంత్రిశ్రీమతి సదాలక్ష్మిగారు ఈ విధముగా ఉపన్యసించిరి- "రాష్ట్రములోని ఇతర ప్రాంతములకంటె తెలంగాణా ప్రాంతము చాల వెనకబడియున్నది. ఈ ప్రాంతము అభివృద్ధి పథము అవశ్యకత ఎంతో వున్నది. పేదలయిన హరిజన విద్యార్థుల విద్యాభ్యాసమునకు వారి స్థితి మున్నగు సౌకర్యములు కలిగించుటకై ప్రభుత్వము ఎక్కువగా డబ్బును కేటాయించుటకు పూనుకొన్నది. మంచుతో కప్పబడి, రాకపోకలు దుస్సాధ్యంచేసే హిమాలయా పర్వత కనుమలు వసంతాగమనముతో తిరిగి రాకపోకలకు సుగమమవుతాయి. సైనికులకు అత్యంతావసరమైన వివిధానేక సరుకులను చేరవేసే మోటారు శకటాలు తిరిగి తెరిచిపోతులా తిరగడం ప్రారంభిస్తాయి. పర్వత ప్రాంతాలలో సైనికుల మనుగడకు యీ సరుకులెంతో అవసరం. సైనికులకు అంతకంటే హర్షదాయకమైన అంశం శీతాకాలంలో మంచుకారణంగా అగ్రస్థావరాలకూ, బయటి ప్రపంచానికి తెగిపోయిన అనుబంధము వసంతంలో పునరుద్ధరించబడడం.

హిమాలయాలలో రక్షణనిధులు నిర్వర్తించే సైనికుల జీవితం కష్టభూయిష్ట మనడంలో సందేహము లేదు. రక్తం గడ్డకట్టే అత్యున్నత ప్రాంతములో ఎముకలుకొరికే చలిలో సైనికులు తమ దైనందిన విధులు నిర్వహించడం తేలికకాదు. అయితే వారికి యిచ్చిన శిక్షణ ఫలితంగా తగు జాగ్రత్తలు వహిస్తూ వారు తమ జీవితాన్ని వీలైనంత సుఖవంతం చేసుకుంటారు. వాతావరణం మరీప్రతికూలముగా వుంటే తప్ప సాధారణంగా వారు సదా బయట ఎదో తమ పని చేసుకుంటూనో లేదా ఆటలు ఆడుకుంటూనో కాలంగడుపుతారు. ఉదయభానునికిరణాలు హిమాలయ పర్వత శ్రేణులపై ప్రతిఫలించగా వెల్వడే ధవళకాంతులతో మన సైనికులు తమ శిబిరాలలో నుంచి బయటకు వస్తారు. సైనికశిక్షణ, విద్యాశిక్షణ ముగించుకొని గస్తీ విధులనిర్వహణకు బయలుదేరుతారు. హిమపాతం కారణంగా వచ్చే వ్యాధులను నివారించేందుకూ, ఎదుర్కోవలసివచ్చే సమస్యలను అధిగమించేందుకూ గత కొద్ది సంవత్సరాలలో అనేక చిట్కాలు మన సైనికులు నేర్చుకున్నారు. అయుధాలూ, మందుగుండు సామగ్రి, యితర సాధన సామగ్రిలూ, యినికూడా చెడిపోకుండా వారు జాగ్రత్తలు తీసుకోవడ మెలాగో వారికి నేర్పారు యంత్రాలూ, వారలు మీట నొక్కగానే పని చేసేటట్టు చేయడ మెలాగో కూడా వారికి తెలుసు.

హిమప్రాంతంలో యంత్రాలూ, యితర సాధన సామగ్రిలూ చెడిపోకుండా చూడడంతో సరిపోదు. వాటిని వాడుకచేసే సైనికులు హిమ సంబంధ వ్యాధులకు గురికాకుండా సదా ఆరోగ్యంతో శక్తిమంతులుగా వుండేందుకు వీలుగా తగు జాగ్రత్తలు తీసికోబడుతున్నాయి. ఆ వాతావరణంలో వారికి అనువైన భోజన సదుపాయాలు చేయబడుతున్నాయి. విశేష హిమపాతం కారణంగా వారు బయటకు రాలేని సమయాలలో వారు యీ పత్రికా, ఆ పత్రికా తిరిగేస్తూ వుంటారు. లేదా రేడియో దగ్గర కూర్చుని ఏవో కార్యక్రమాలు వింటూ కాలక్షేపం చేస్తూవుంటారు. ఎప్పటికప్పుడు తాజా ప్రపంచ వార్తలు తెలుసుకుంటూ వుంటారు.

పర్వతప్రాంతాలలో మనుగడ, పర్వత యుద్ధతంత్రం వీటితో మన సైనికులకు గత కొద్ది సంవత్సరాలలో గట్టి శిక్షణ యిచ్చారు. అది వారికిప్పుడెంతగానో ఉపయోగపడుతూ, చల్లని కొండలలో వారి జీవితానికి వెచ్చదనాన్ని సమకూరుస్తోంది-

---

టెలిగ్రామ్ "అగ్రివర్సిటీ" టెలిఫోన్: 36828

ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ

క్యాంప్ ఆఫీసు: "దిల్‌కుషా" హైదరాబాద్-4

టెండర్ నోటీస్ నెం. 31/ఎపిఎయు/యుఇ/65 తేది. 10-3-69

రీ-కాల్

దిగువ నుదాహరించిన పనులకు యూనివర్సిటీ ఇంజినీర్ ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ "దిల్‌కుషా" హైదరాబాద్‌లో వారి కార్యాలయానికి 11-4-1966 సాయంత్రం 15-00 గం. లోపున అందునట్లు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు 11-4-66 సా॥ 15-30 గంటలకు యూనివర్సిటీ ఇంజినీర్‌చే తెరువబడును.

క్ర. సం.	పని పేరు	చెల్లించవలసిన ధరావతు సొమ్ము	టెండర్ డాక్యుమెంట్ల ఖరీదు
1.	రాజేంద్రనగర్‌లోని సైట్ స్టోర్స్‌కు వివిధ ప్రదేశములనుండి సిమెంట్ స్టీల్, ఎ.సి. షీట్స్ పైప్స్ మొదలగు వస్తువుల సరఫరా (మెకానికల్ రవాణా) తీసుకొని పోవుట.	రు. 500/-	రు. 5-10

నోటు: 1. టెండర్ డాక్యుమెంట్లు 21-3-66 నుండి 8-4-66 వరకు పని వేళలలో అమ్మకమునకు లభించును. టెండర్ డాక్యుమెంటుకు దరఖాస్తులు 19-3-66 వరకు ఈ కార్యాలయానికి అందజేయవలెను.

ఆర్. ఎస్. మార్తాండం
యూనివర్సిటీ ఇంజినీర్.

టెండర్ నోటీసు

గవర్నమెంటు డిస్టిలరీస్‌కొరకు 1966-67 ఆర్థిక సంవత్సరమునకు ఈ దిగువ నుదహరించబడిన పనులు చేయుటకు ప్రతి అయిటమునకు వేరు వేరు కవరులలో సీలుచేయబడిన టెండరు మరియు ఆ అయిటము పేరును కవరులపై తెలుపుతు జనరల్ మేనేజర్ గవర్నమెంటు డిస్టిలరీస్ హైదరాబాద్‌గారి కార్యాలయమునకు 22 వ మార్చి 1966 మూడు గంటల సాయంత్రము వరకు స్వీకరించబడును. టెండర్లు పోయినైన టెండరుదారుల సమక్షమున అదే రోజు సాయంత్రము 4 గంటలకు తెరువబడును.

ప్రతి అయిటము ఎదుట నుదహరింపబడిన ధరావతును హైదరాబాద్ స్టేటు బ్యాంకులో చెల్లించి నదరు రసీదును ఆ అయిటమునకు సంబంధించిన టెండరుతో జతపరుచవలయును. ధరావతు ను. (1) T. Deposits & Advances (ii) Depositsnot bearing interest deposits of Commercial undertakings (Govt, Distilleries Narayanguda) అను హెడు అకౌంటుకింద చెల్లించవలయును. రసీదులు చెల్లించని టెండర్లు చెల్లవు. ఇన్‌కమ్‌టాక్సు మరియు సేల్సుటాక్సు క్లియరన్సుసర్టిఫికెట్సు గూడ జతపరచవలయును. గతబాకీ చెల్లించని వారి టెండర్లు చెల్లవు.

అయిటములు:

1. వాగమను వచ్చినప్పుడు రైలుబొగ్గును జాంపల్లి రైల్వే స్టేషన్ నుండి నారాయణగూడలోని గవర్నమెంటు డిస్టిలరీస్‌కుచేరవేయుటకు, రెండు లోట్లు ఎత్తుటకు మరియు దింపుటకు అగుఖర్చీలు హమాలీ కర్చులతో కలిపి ప్రతి మెట్రిక్ టన్నుకు రేటు ఉదాహరింపవలయును. చెల్లించవలసిన ధరావతు రూ॥ 1000-00.

2. గవర్నమెంటు పవర్ ఆల్కహాల్ ఫ్యాక్టరీ బోడన్ మరియు గవర్నమెంటు డిస్టిలరీస్ కామారెడ్డి నుండి రెక్టిఫైడ్ స్పిరిటును గవర్నమెంటు డిస్టిలరీస్ నారాయణగూడ హైదరాబాద్‌కు చేరవేయుటకు సమయానుకూలముగా ఎంత మొత్తమునకు ఉత్తర్వులు జారీచేయగలవో అంతమొత్తమునకు 100 లీటర్లకు, మైలు ఒక్కంటికి ఎంతరేటో తెలుపవలయును. ఆ రేటులో ఖాళీ బ్యారెల్సు డిస్టిలరీస్ నారాయణగూడనుండి తీసికెళ్ళి, పైన తెలుపబడిన ఫ్యాక్టరీలనుండి రెక్టిఫైడ్ స్పిరిటు భర్తీ చేసుకొని, తిరిగి డిస్టిలరీస్ నారాయణగూడలో దింపడము మరియు స్థానిక సంస్థల టాక్సులు భర్తీ చేయడము మరియు బ్యారెల్సు ఖాళీచేయడము మొదలగు ఖర్చులన్నియు కూడుకొని యుండవలయును. ధరావతు రూ. 1000-00.

3. గవర్నమెంటు డిస్టిలరీ నారాయణగూడ నుండి బొగ్గుబూడిదను తీసికెళ్ళుటకు, చెల్లించవలసిన ధరావతు రూ. 500-00.

4. గవర్నమెంటు డిస్టిలరీ నారాయణగూడకు రెండు ఇండ్లు రెండు ఇతర యెడ్లబండి లోటుమమ్మలను యేర్పాటుచేయుటకు ప్రతిబండికి ఇండి నడుపు కుఁమికి, ఇత ఎద్దులకు వేరువేరుగా ప్రతిదినమునకు రేటును ఉదహరింపవలయును. ఆదివారము మరియు ప్యాక్టరీలకు సెలవులున్నదినములలో యే విధమైన దినబత్తెములు ఇవ్వబడవు. సెలవుదినములలో అనుమతిపొందవలయును. అట్టి రోజులలో నిర్ణయింపబడిన దినబత్తెములు ఇవ్వబడవు. చెల్లించవలసిన ధరావతు రూ. 500-00.

5. గవర్నమెంటు డిస్టిలరీ నారాయణగూడ నుండి ఇప్పపువ్వు (సారాయితీసిన) ఎప్పిని తీసికెళ్ళుటకు చెల్లించవలసిన ధరావతు రూ. 100-00.

6. గవర్నమెంటు డిస్టిలరీస్ యొక్క క్యాంటిన్ అక్షన్ చేసి నడుపుటకు మరియు ప్రతినెల యొక్కంటికి రూ. 10-00 అద్దె ప్రత్యేకముగా ఇవ్వవలసియుండును. చెల్లించవలసిన ధరావతు రూ. 50-00.

7. రైల్వే స్టేషన్ కామారెడ్డి నుండి గవర్నమెంటు డిస్టిలరీస్ కామారెడ్డి చెకిర్యాల్ వరకు బొగ్గువాగనులు వచ్చినపుడు బొగ్గును చేరవేయుటకు మెట్రిక్ టన్ను ఒక్కంటికి రేటు తెలుపవలయును. తెలిపే రేటు హమాలీ మరియు బొగ్గు తెత్తుటకు మరియు దింపుటకగు ఖర్చులతోకలసి యుండవలయును. చెల్లించవలసిన ధరావతు రూ. 500.00.

8. గవర్నమెంటు డిస్టిలరీస్ కామారెడ్డి చెకిర్యాల్ నుండి బొగ్గుబూడిదను తీసుకొని తీసుకెళ్ళుటకు, చెల్లించవలసిన ధరావతు రూ. 500-00.

తదితర వివరములు మరియు విషయములు గవర్నమెంటు డిస్టిలరీస్ హైదరాబాద్ జనరల్ మేనేజర్‌గారి కార్యాలయమునుండి పనిచేయు వేళలందు తెలిసికొనవచ్చును.

తక్కువ టెండరు లేక మరియు ఏ టెండరుగాని ఒప్పుకొనవలసిన బాధ్యతగాని సదరు టెండరును లేక టెండర్లనుగాని ఒప్పుకొనక పోవడానికి గల కారణములను తెలపవలసిన బాధ్యతగాని జనరల్ మేనేజర్ పైనుండవేరదు.

(ఖాజా హమీద్, బి. యస్‌సి)
జనరల్ మేనేజర్,
గవర్నమెంటు డిస్టిలరీస్, హైదరాబాద్.

నిజామాబాద్‌లో వ్యవసాయ సదస్సు

(గోలకొండపత్రిక విలేఖరి)

నిజామాబాద్, మార్చి 12

నిజాంసాగర్‌లో నీటిమట్టము తగ్గుతున్నదనీ, పాలువలలో మేట నిండిపోతున్నదని ప్రభుత్వం యీ విషయంలో ఆలోచించుచున్నదనీ, తగుచర్య గయికొనగలదనీ నిజామాబాద్‌లో ఇటీవల జరిగిన వ్యవసాయ నీటిసదస్సునుఆర్థిక మంత్రి డా॥ చెన్నారెడ్డి ప్రకటిస్తూ తెలిపారు.

రైతులుకష్టపడి యెక్కువపంటను పండించ వలయుననీ నిజాం సాగర్ కింద సాగుభూమి ప్రతియేట యెక్కువగానే అగుచు వెనకనీ, కట్టుమట్టం పెంచే యోచన ఉన్నదనీ. యెరువుల కొరత ఉన్నమాటనిజమేననీ ఆయనఅన్నారు.

వ్యవసాయ మంత్రి శ్రీ ఎ. నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ రైతులు వీటిని జాగ్రత్తగా ఉపయోగించవలయుననీ. వృథా నీరు పోనియ్యకూడదనీ. రయితులు ఒకరికొకరు సహాయము చేసుకొనవలయుననీ, ప్రభుత్వము చేయు నిర్ణయములపట్ల కూడ ఆలోచనచేసి తగులాభం రయితులకు కలుగునట్లు ప్రభుత్వమునకు తెలియజేయవలయునని అన్నారు.

ఎరువుల కొరత చాల ఉన్నదనీ, విదేశ ద్రవ్యము కొరత వల్ల మనకు ఇబ్బందులు కలుగుతున్నాయనీ, సహకార సంఘాలు తమ బాధ్యతలను సరిగా, సక్రమముగా నిర్వహించవలయుననీ, సహకార సంఘాలవల్ల నష్టాలుకూడ కలుగుతున్నాయనీ, రయితులపంట పండించుటలో పోటీ పడవలయునని ఆయనఅన్నారు

వ్యవసాయముపై తక్కువ ఖర్చుచేసి యెక్కువపంట పండించినవారె రయితుకు సౌఖ్యమనీ, ధరలు పెరుగుతునే వున్నాయనీ అదుపులో పెట్టుటకు ప్రభుత్వంతో పరిజలందరు సహకరించవలయుననీ, దొంగచాటుగా విక్రయం జరగవేసే వాండ్లను ప్రజలు ఒకటితో కలిపెట్టుతునే యుండవలయుననీ, బ్లాక్‌మార్కెటుచేయు వాళ్ళకు ప్రభుత్వం తగు శిక్ష యివ్వగలదనీ. ప్రభుత్వముతో ప్రజలు అన్ని విధాల సహకారము ఇవ్వవలయుననీ ఆయన అభిభాషించారు-

వ్యవసాయ అభివృద్ధికి ప్రభుత్వము శ్రద్ధతో స్కీంలనుతయారుచేస్తున్నదనీ, ప్రతిజిల్లాకు కొన్ని బుల్‌డోజర్లను ఇవ్వవలెనని ప్రభుత్వ దృష్టిలో ఉన్నదనీ, భూమినికూడ పరీక్షించుచూ రయితులకు సలహాలను ఇవ్వాలనీ అధికపంట పండించుటకు రయితులు అన్నివిధాల కృషిసల్పవలెననీ. దేశములో వున్న ఆహార కొరతను తీర్చుటకు రయితులు తోడ్పడ వలయుననీ ఆయనఅన్నారు-

పై సభకు రయితు కాంగ్రెసుఅధ్యక్షులు శ్రీ జేగిరెడ్డి జాల్‌రెడ్డి అధ్యక్షత వహిస్తూ రయితులు ఎదుర్కొనుచున్న ఇబ్బందుల గురించి ప్రభుత్వము తగుశ్రద్ధ చూపవలయుననీ, రయితులకు ప్రభుత్వం తగు ప్రాధాన్యము యివ్వడములేదనీ, ఉపన్యాసములు ఇస్తే పనులు సాగవని తీవ్రంగా విమర్శించారు.

కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ లక్ష్మణదాసు ఉపన్యసిస్తూ హైదరాబాదు చుట్టుపట్ల గార్డనులు పెంచుటకు కోట్ల డబ్బుఖర్చు చేస్తున్నదనీ, రయితులకు ప్రభుత్వం తగుసహాయం చేయుటలేదనీ, పంటలు పండించాలనీ చెప్పే వారివంఖ్య యెక్కువవున్నదనీ, పంటలను ఇన్సూరెన్సుకూడ చేయుటకు ప్రభుత్వం తగుచర్య తీసుకొనవలయునని ఆయనఅన్నారు.

కార్యకలాపములను వివరించారు. మరియు పైన్సు ఉపాధ్యాయుల కొరతను మంత్రిగారి దృష్టికి తెచ్చిరి. శ్రీ పి. వి. రాజేశ్వరరావు మంత్రిగారిని గురించి పరిచయ వాక్యములు చెప్పి జిల్లాలో పెద్ద పట్టణమైన సిద్దిపేటలో హరిజన హాస్టలు ఒక్కటే ఉన్నదనియు ఇంకా కొన్ని హాస్టళ్ళను నెలకొల్పవలసినదిగా మంత్రిగారిని కోరిరి.

శ్రీ టి. వి. నారాయణగారు సిద్దిపేట హాయ్యరు సెకండరీ స్కూలు పురోభివృద్ధిని ప్రశంసించుచూ మాట్లాడిరి.

శ్రీ ఐ. లింగయ్యగారు మాట్లాడుచూ నేటి విద్యావిధానమువలన వృత్తులకు ప్రాముఖ్యముతగ్గి నిరుద్యోగము ప్రబలుచున్నదనియు, విద్యార్థులు తమ తమ వృత్తులను అవలంబించి జాతివికాసమునకు తోడ్పడవలసినదని ఉద్బోధించిరి. విద్యార్థి సాంస్కృతిక సంఘ కార్యదర్శి శ్రీ ఎన్. ప్రతాపరెడ్డి సాంస్కృతిక కార్యక్రమాల వివరాలు వివరించి నివేదికచదివిరి. మంత్రిశ్రీమతి సదాలక్ష్మిగారు ఈ విధముగా ఉపన్యసించిరి- "రాష్ట్రములోని ఇతర ప్రాంతములకంటె తెలంగాణా ప్రాంతము చాల వెనకబడియున్నది. ఈ ప్రాంతము అభివృద్ధి పథము అవశ్యకత ఎంతో వున్నది. పేదలయిన హరిజన విద్యార్థుల విద్యాభ్యాసమునకు వారి స్థితి మున్నగు సౌకర్యములు కలిగించుటకై ప్రభుత్వము ఎక్కువగా డబ్బును కేటాయించుటకు పూనుకొన్నది.

జిల్లాపరిషత్తు అధ్యక్షులు (శ్రీ) కె ఆర్. రాజారెడ్డి స్వాగతము చెప్పారు.

యం.యల్.ఏ (శ్రీ) రాంగోపాల్ రెడ్డి. మాధవరావు (కోటగిరి) ఎడ్‌పల్లి పంచాయత్ సమితి, (శ్రీ) శ్రీనివాసరావు దోమకొండ పంచాయత్ సమితి (శ్రీ) కె గోపాల్‌రావు, కామారెడ్డి పంచాయత్ సమితి (శ్రీ) కె రాజారెడ్డి, (శ్రీ) కె.వి గంగాధర్ నిరుకొండ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రైతులు ఎదుర్కొనుచున్న ఇబ్బందులగురించి వివరించారు. పాంతవు రైతుల పట్ల ప్రభుత్వం శ్రద్ధచూపటం లేదనీ, బొడ్డుమామిడిచెర్వు మరమ్మతును ప్రభుత్వం చేపట్టాలనీ. చిన్న చిన్న ఆనకట్టలను నిర్మించాలనీ ఆయన అన్నారు.

ఈ సదస్సులో ఎనిమిది వ్యవసాయమునకు సంబంధించిన తీర్మానములను ఆమోదించారు- కొమ్మిది ఇరిగేషనుకు సంబంధముఉన్న తీర్మానములు చేశారు-

ఈ సదస్సులో శ్రీ కోటి రెడ్డి ఆహార మండలములను రద్దు చేయవలయుననీ పంటలను ఇన్సూరుచేయుటకు ప్రభుత్వం త్వరగా చర్యతీసుకొనవలయునని అన్నారు-

జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు డా॥ కె.వి. రెడ్డి నిజామాబాద్ జిల్లాలో ఉన్న రైతుల ఇబ్బందుల గురించి వివరంగా చెప్పారు-

ఈ సభలో ఛీఫ్ ఇంజినీరు శ్రీ బి-యస్. రెడ్డి కూడా పాల్గొన్నారు-

×

తెలంగాణలోని ప్రయివేటు స్కూళ్ల స్వాధీనానికి శాసనం

ప్రశ్నోత్తరాల సమయంలో విద్యామంత్రి వెల్లడి

హైదరాబాదు మార్చి 18

తెలంగాణ ప్రాంతంలోని ప్రయివేటు పాఠశాలలను అవసరమైనపుడు ప్రభుత్వపరంచేసేలోపలదానికి ఒకశాసనం ప్రవేశపెట్టాలని ప్రభుత్వం నిశ్చయించిందని నిన్న శాసనసభలో విద్యాశాఖ మంత్రి శ్రీ ఎ. జలరామిరెడ్డి వెల్లడించారు. ఈ అధికారం ఇంతకుపూర్వం నుండి ఆంధ్రప్రాంతములో అమల్లో వుంది.

జంటనగరాలలోని కొన్ని ప్రయివేటు స్కూళ్ళు విద్యార్థులను చేర్చుకొనే ముందు నిర్బంధముగా విరాళాలను తీసుకొంటున్నాయనిఅత్యధికంగా ఫీజులవసూలుచేస్తున్నాయని సభ్యులు ఫిర్యాదు చేయగా విద్యాశాఖమంత్రి సమాధానమిచ్చారు. నగరంలోని ఈ పాఠశాలలు కొన్ని ప్రభుత్వం ఇస్తున్న గ్రాంట్లను తీసుకోడంలేదని గ్రాంట్ల చట్టం ఆధారంగా చర్యలు తీసుకోడానికి అవకాశం లేదని అయినా ప్రయివేటు స్కూళ్లు అత్యధికంగా ఫీజులు వసూలు చేయవద్దని ప్రభుత్వము ఒక సర్క్యులర్‌ను పంపిందని విద్యామంత్రి చెప్పారు.

ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వ్రాత ప్రతులు

మద్రాసురాష్ట్రంలోనితంజావూర్ సరస్వతిమహాల్ ఇంకా ఇతర గ్రంథాలయాల్లోవున్నఆంధ్రప్రదేశ్‌కు చెందిన ప్రాచీన వ్రాతప్రతులు, తాళపత్ర గ్రంథాల మైక్రోఫిల్ములు కాని ఫోటోస్టాట్‌లు కాని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ఇవ్వడానికి మద్రాసు ప్రభుత్వం అంగీకరించింది. అలాగే అక్కడిమూల వ్రాతప్రతులపై పరిశోధన జరపడానికి ఆంధ్రప్రదేశ్ విద్యాంసులకు సౌకర్యాలు కల్పించే అంశాన్ని కూడా ఆమోదించిందని నిన్న శాసనసభలో సాంస్కృతిక వ్యవహారాల మంత్రి శ్రీ యమ్ ఆర్. అప్పారావు ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ చెప్పిందారు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం (నేషనల్ డెమోక్రాట్స్) ఈ వ్రాత ప్రతుల గురించి ప్రశ్నిస్తూ ప్రశ్న తంజావూర్ సరస్వతిమహాల్ ఇంకా ఇతర మద్రాస్ గ్రంథాలయాలలోని మూల ప్రాచీనతెలుగు వ్రాతప్రతులను తాళపత్ర గ్రంథాలను ఆంధ్రప్రదేశ్‌కు తరలించాలని కొన్ని వ్రాతప్రతులు అతి ప్రాచీనమైనవేకాకుండా విలువైనవని కూడా ఆయన అన్నారు.

కార్యాత మంత్రి వ్రాతప్రతులసర్వేకు అయిన ఖర్చును వివరిస్తూ రికార్డుల సర్వేపై రూ1,759-68 పైసలు వ్యయమైనవని ప్రాచీన వ్రాతప్రతుల సర్వేతో పాటు ఇతర ప్రతుల సర్వేకు అయిన మొత్తం ఖర్చు రూ 1,98,000 అని ప్రభుత్వం పరిశోధనకై కొందరు పరిశోధక సహాయకులను నియమించి ఈ ప్రతుల పట్టికలను తయారు చేసిందని చెప్పారు.

డా. తేజ పరిశ్రమల వ్యవహారాలు

18వ తేదీన ప్రతిపక్షాల నాయకులతో ముఖ్యమంత్రి సమావేశం

హైదరాబాదు. మార్చి 18

డా॥ జయంతి ధర్మతేజకు సంబంధించిన పారితోషికపు పరిశ్రమల వ్యవహారాలు, రాజమండ్రిలోని ఆంధ్రపేపర్ మిల్స్ వ్యవహారాలు తెలియ జెప్పేందుకు అనువుగా తాను ప్రతిపక్షాల నాయకుల సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు నిన్న రాష్ట్ర శాసనసభలో ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానంద రెడ్డి వెల్లడించారు.

ఈ సమావేశం మార్చి 18 ఉదయం 11-30 లకు జరుగుతుంది.

లేఖిని

ఉపాధ్యాయుల ఇబ్బందులు

అయ్యా!

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ తాత్కాలిక నియమితులయిన ఉపాధ్యాయులకు 18-3 లీవురూలు వర్తించును. ఈ రూలు ప్రకారము ఉపాధ్యాయులకు సర్వీసులో (6) మాసముల ప్రయివేటు లీవు. (1) సంవత్సరము సిక్ లీవు, ప్రత్యేక పరిస్థితులలో ఇంకను (6) మాసముల అదనపు లీవు తీసుకొనుటకు వీలుఉండును. తుదిధరాగా మొత్తం సర్వీసులో (2) సంవత్సరముల సెలవు హక్కువుండును. (4) సంవత్సరముల సర్వీసుఉన్న ఉపాధ్యాయునికి అవసరమైనప్పుడు (6) మాసముల సెలవు తీసుకొనుటకు వీలు ఉండెను. కాని జి.ఒ.యం.ఎస్. నెం-800ప్రయివాన్స్ డిపార్టుమెంటు తేది 12-11-1965 ఉపాధ్యాయుల హక్కును తగ్గించినది. ఇది ఉపాధ్యాయులకు తీరని నష్టము-కావున ప్రభుత్వంవారు పై జి-ఒ-ను రద్దుచేసి ఉపాధ్యాయులకు సౌకర్యం కలుగజేయాలని ప్రార్థిస్తున్నాను-

వి. శంకరలింగం దేవరకొండ.

....

రాజేంద్రనగర్‌లో విద్యుచ్ఛక్తి దుస్థితి

అయ్యా!

రాజేంద్రనగర్‌లో ప్రతిరోజూ సాయంత్రం 7 గంటల నుండి 9గంటల వరకు విద్యుచ్ఛక్తి అనేకసార్లు స్తంభించిపోయి ప్రజలు నానా కారణలకు గురి అగుచున్నారు. పారిశ్రామిక ప్రాంతమైన ఈ శేంద్రంలో విద్యుచ్ఛక్తి ఆగిపోవటమువలన అనేక సంస్థలకు ఎంతో నష్టము వాటిల్లుచున్నది. పై అధికారులు ఈ పరిస్థితిని గమనించి వెంటనే చర్యగైకొని ముఖ్య కేంద్రమగు ఈ పారిశ్రామిక ప్రాంతమునకువిద్యుచ్ఛక్తి అటంకము లేకుండా చేయుదురని ప్రార్థన.

ఇట్లు
సి. హెచ్ రాజలింగం,
జి. గజమనోహర్ రెడ్డి యువజన సభ్యులు-రాజేంద్రనగర్.

.....

షాద్‌నగర్ హైస్కూల్ దుస్థితి

అయ్యా!

షాద్‌నగర్ జిల్లాపరిషత్ హైస్కూలులో ఉపాధ్యాయులులేరుఅని విద్యార్థులు బాధపడవలసిన సమయము వచ్చినది. ఈ విషయము మేము గోలకొండ

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

టెండర్ నోటీసు

దిగువ నుదాహరించిన సంస్థలు వాటికి ఎదురుగా పేర్కొన్న ప్రదేశములలో గల వాటికి 1966-67 సం॥ మునకు కోరబడిన "1966-67 కు పెట్టు రిక్వయిర్ మెంట్స్‌కు టెండర్" అని పేర్కొని సీల్డుటెండర్లను హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్, దారుషఫాకు 22-3-1966 మధ్యాహ్నం 1-0 గం॥ వరకు అందజేయవలెను. టెండర్లు అదే రోజు సా॥ 3-0 గం॥ ఆరోగ్యవైద్యాధికారిచే హాజరయిన టెండరుదార్లు లేక వారి ప్రతినిధుల సమక్షంలో తెరువబడును.

తరువ సంఖ్య	సంస్థ పేరు	అంచనా పైకం
(I)	దిగువ ప్రదేశములలోగల 12 శిశుపంపేసు కేంద్రములు	
1)	దారుషఫా	
2)	శేగంబజార్	
3)	సుల్తాన్‌బజార్	
4)	బొగ్గులకుంట	
5)	పురానాపూల్	
6)	నాంపల్లి పెంట	
7)	బంజారాహిల్స్	
8)	గోల్కొండ	
9)	మైసారం	
10)	కాలాగండ్	
11)	ఉందానగర్	
12)	రహీంపురాలో ప్రతిపాదిత కేంద్రం	రు. 8,550/-
(II)	మౌలాలీలోని కుష్టుగృహం, పునరావాస కేంద్రం	రు. 1,84,570/-
(III)	పురానాపేటలో వృద్ధుల గృహం	రు. 14,400/-

టెండర్ ఫారములు (మార్పుటకు వీలులేనివి) కోరబడిన వస్తువుల వివరములు కలిగినవి మరియు టెండర్ నిబంధనలు కాపీ రు. 1/- చెల్లించి 22-3-66 మధ్యాహ్నం 12-30 వరకు పరిశీలనలో మున్సిపల్ ప్రజారోగ్యశాఖలో అప్పజెప్పుము. టెండర్ ఫారములకు చెల్లించిన పైకం ఏ పరిస్థితులలోను కాపీము యివ్వబడదు.

పేరయిన యితర వివరములు ఆరోగ్యవైద్యాధికారి కార్యాలయంనుండి పనిరోజులలో ఆఫీసువేళల యందు పొందవచ్చును.

ఆరోగ్య వైద్యాధికారి

చేడే చూడండి చేడే చూడండి

అన్నపూర్ణాపిక్చర్స్ అమృతగానం

దీపక్ - హైదరాబాద్ * అజంతా - సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 2-00, 6-00, 9-30

మరియు శ్రీ నివాస్ - వరంగల్

చేడే చూడండి చేడే చూడండి

విజయవంతమైన రెవ సంయుక్త వారం

ప్యాలెస్ * అంజలి

హైదరాబాద్ సికింద్రాబాద్

ప్రతిరోజూ 3 ఆటలు: 2-15, 6-00, 9-30

లక్ష్మి వరంగల్ | పిక్చర్ ప్యాలెస్ నిజామాబాద్ | శ్రీనరసింహాటాకీస్ వాగార్థునసాగర్

సుందర్ - ఖమ్మంమెట్ట

—ఉషా రిలీజ్

Edited printed and published by N. Narothama-Reddy M.A. for the Golkonda publications, Ltd. At Golkonda printing press Hyderabad (A.p.)

నెహ్రూజూలాజికల్ పార్కులో ప్రదర్శించబడుతున్న నీటిగుర్రం.



హైదరాబాద్-ఎ

మంగళవారం మార్చి 15

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 వందేమాతరం కార్యక్రమ వివరణ, 6-40 అం॥వా, 6-45 భక్తిరంజని, (విజయవాడనుండి రిలే) 6-55 మా॥ క్రాంతి, 7-00 తె॥వా, 7-15 ప్రాంతీయ (విజయవాడ నుండి రిలే) 7-30 డి. శేషగిరిరావు 7-45 అలీ అక్బర్‌ఖాన్: సరోద్ 8-00 అం॥వా, 8-15 సంకీర్తనము, 8-30 విజయవాడవలె, 9-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికులకార్యక్రమం అభివృద్ధి నివేదిక పరిమిత కుటుంబ పథకం గానలహరి 1-00 వనితావాణి (విజయవాడనుండి రిలే), 1-30 అం॥వా, 1-40 హిం॥వా, 1-50 తె॥వా, 2-00 వాతావరణ సూచన. 2-01 సుగం సంగీత్: 2-10 ఉ॥వా, 2-20 విలాయత్‌ఖాన్: సితార్ 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 స్థానిక ప్రకటనలు, 5-35 విజయవాడ వలె, 6-00 అం॥వా, 6-05 ప్రాంతీయ వార్తలు, (ఉర్దూ), 6-15 ప్రాంతీయ వార్తలు, 6-25 ప్రసుతాంశం 6-30 గ్రామస్థుల రేడియో గోష్ఠి, 7-00 తె॥వా, 7-15 దీక్ష, (విజయవాడనుండి రిలే), 7-30 రేడియో వార్తావాహిని 7-45 రేడియో వాయటం: రేడియో వాటిక ప్రసంగం "కౌండిన్య" 7-55 విరామ సంగీతం, 8-00 మీరుకోరిన పాటలు 8-30 మ్యూస్‌రిల్ 8-40 రసూల్‌ఖాయ్: దా॥దా 8-50 పార్లమెంటులో 8-55 టాపిక్‌ఫర్ టుడే 9-00 అం॥వా, 9-15 ఉ॥వా. 9-30 విజయవాడ వలె 10-30 అం॥వా, 10-35 వాతావరణ సూచన.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 వందేమాతరం, శుభోదయం ప్రసాద విశేషాలు, 6-40 అం॥వా, 6-45 భక్తిరంజని: హనుమాన్ చాలీసా 6-55 సూక్తిముక్తావళి 7-00 తె॥వా. 7-15 ప్రాంతీయ 7-30 సంగీత శకలు, 7-45 వేణువు: నిలయ విద్వాంసుడు 8-00 అం॥వా, 8-15 హిం॥వా, 8-30 వి. రామకృష్ణశాస్త్రి 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, (హైదరాబాదునుండి రిలే), 1-00 వనితావాణి, స్త్రీల కార్యక్రమము, 1-30 అం॥వా, 1-40 హిం॥వా 1-50 తె॥వా. 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 5-30 స్థానిక ప్రకటనలు, 5-35 లలిత సంగీతం పురాణశాలకేవం 6-00 అం॥వా, 6-05 వాద్యబృందం, 6-15 ప్రాంతీయ వార్తలు, 6-25 ప్రసుతాంశము. 6-30 గ్రామస్థుల రేడియో గోష్ఠి, (హైదరాబాదునుండి రిలే), 7-00 తె॥వా, 7-15 దీక్ష, (విజయవాడనుండి రిలే), 7-30 రేడియో వార్తావాహిని 7-45 రేడియో వాయటం: రేడియో వాటిక ప్రసంగం "కౌండిన్య" 7-55 విరామ సంగీతం, 8-00 మీరుకోరిన పాటలు 8-30 మ్యూస్‌రిల్ 8-40 రసూల్‌ఖాయ్: దా॥దా 8-50 పార్లమెంటులో 8-55 టాపిక్‌ఫర్ టుడే 9-00 అం॥వా, 9-15 ఉ॥వా. 9-30 విజయవాడ వలె 10-30 అం॥వా, 10-35 వాతావరణ సూచన.

లేఖావళి

(శివ పేజీ తరువాయి)

బిచ్చగాండ్ల బెడద

అయ్యా!

ఈ ఘోర పమస్యను నివారించాలని ఎన్నెన్నో వర్షాలను ఇదివరకే పురపాలకులూ, ప్రభుత్వము, ప్రముఖులు పత్రికలలో ప్రకటించి ఉన్నారు. ఒకప్పుడు ఏదో శాసనము అమలులోనికి రానున్నదని చదివి సంతోషించితిమి. కాని అదేమి అశ్చర్యమో! దినదిన ప్రవర్ధమానముగా తీవ్రమైన పరిస్థితి పెరిగి పట్టణమునకును, పట్టణ పౌరులకు మొదలగు అధికార సంస్థలకును అపయశముగా వర్ధిల్లుచున్నది అడుగు అడుగునకు బాధపెట్టుచూండు ఈ బిచ్చగాండ్ల పీడనము నుండి ఐస్పు వయాడేకులు మరి హోటళ్ళలోని గిరాకులు తప్పించుకొనలేక సతమతమయిపోతున్నారు. ఎన్నియో రకాల బిచ్చగాండ్లలో కుష్ఠరోగ బాధితుల సంఖ్య పెరిగి ఎక్కడచూచిన వాండ్ల భీభత్స దృశ్యము మరియు అర్తనాదములతో నిండిన ఈ నగరము పరదేశీయుల దృష్టిలో ఎంత అనాగరికతగా కనుపించునో చెప్పనలవికాదు. అపాత్ర దయా-దాక్షిణ్యము, దాన - ధర్మ చింతయు ఒకవైపు ఉండనిచ్చి సాహసించి ఈ ఘోరమును అరికట్టుట అధికారుల బాధ్యత పురోగమించిన దేశాలలో కుంటి, గుడ్డి మరియు అంగవిహీనులైన అనర్హులకు కూడా ఏదో యొకమార్గము కల్పించి వాండ్లను సమాజ ఉపయోగకర వ్యక్తులుగా మార్చుచున్నారు. అట్టి పరిణామాలకు మనదేశమందున్నవి కాని పర్యాప్తము కాదు- కనుక ఈ సమస్యను పూర్తిగా నివర్తించుటకు ప్రభుత్వ మరియు ప్రభుత్వేతర సంస్థలను స్థాపించి సాహసించి వ్యక్తిరేక శక్తులను ఎదుర్కొని ఇట్టి బీదవాండ్లను యథాయోగ్యముగా ప్రయోజనకర మానవులుగా చేయవలసినది అందరి విద్యుక్తధర్మం అట్లు కొనసాగనిదే దేశము పురోగమించుట అసాధ్యము.

ఇట్లు
కాలీబండా | యస్. బి సుదర్శన్ యాదవ,
హైదరాబాద్ | యస్. మాధవన్ మొదల్యార్.

సదాశివపేటలో రోడ్లు, కొళాయిల అవసరం

అయ్యా!

పదహారువేల జనాభాగల స్థానిక మునిసిపాలిటీ రోడ్లు పోలీసు అక్షనుకు పూర్వము రిపేరు గావింపబడి, యింత వరకు ఏలాంటి రిపేరు లేకుండ వామపక్షము మట్టివేస్తూ నిధిలావస్థకు గురి గావింపబడినవి. సుమారు మూడు సంవత్సరములకు పూర్వము సిమెంటు రోడ్ల నిర్మాణము గురించి ప్రభుత్వము చే దెల్పబడి ఏడువేల రూపాయలు మంజూరు గావింపబడి, సిమెంటుతో సహా మొత్తము ధనము స్థానిక మునిసిపాలిటీవారికి అప్పగించబడినది. కాని యింతవరకు రోడ్ల నిర్మాణమటుంది అప్పగించబడిన ధనము మరియు సిమెంటు రూపేమయినది. ప్రజలకు సరిగా తెలియటంలేదు. యిది ఇలా యుండగా మూడు నెలల క్రితము ప్రభుత్వముచే మంచినీళ్ల కొళాయిల స్కీము నిమిత్తం టెండర్లు పిలువబడి ప్రభుత్వముచే పదనాల్గు లక్షలన్నర (14,50,000)రూపాయలు మంజూరు గావింపబడినది. సుమారు మూడునెలల వ్యవధి గడించినప్పటికి, యింతవరకు పని ప్రారంభించకపోవుటంలోని అంతరాయమేమిటో తెలియకున్నది. యిలాంటి జాప్యమునకు ముఖ్య కారణము స్థానిక మున్సిపల్ కౌన్సిలర్లు మరియు అధ్యక్షులవారి నిర్లక్ష్య ప్రవర్తనయే! యిదిగాకను స్థానిక మునిసిపల్ కౌన్సిలర్లు రెండు గ్రూపులుగా తయారయి, ఒక గ్రూపు మెంబర్లు ప్రస్తుత నియోజకవర్గ ఎం. ఎల్. ఏ. గారితోను, మరియొక గ్రూపు రాజకీయే ఎన్నికలయందు స్థానిక ప్రజలమన్నన పొందగోరే ఎం. ఎల్. ఏ. గ్రూపునకు చెందినవారగుటవలన, ఒకరు చేసిన పని మరియొకరికి నచ్చక ప్రజా సౌకర్య కార్యక్రమములకు లేదోని అడ్డంకులు కల్పింపబడుచున్నవని గ్రామములో గుసగుసలు అయలుదేరినవి. ఏది ఏలాయన్నప్పటికి ప్రజా సామ్యములో పౌర సౌకర్య కార్యక్రమ నిర్వాణముపట్ల వ్యక్తిగత లాభాలకు వాస్తి చెప్పి, సత్వర నిర్వాణమునకు పనకరించగలరని మనవి. అలా కాకున్న పరగపాలక అధ్యక్షులవారే కాని లేక సంబంధిత ప్రభుత్వ అధికారులే కాని ముందుకువచ్చి పని జాప్యమునకుగల ముఖ్య కారణముల నిజ పరిస్థితులు, తికమ పడుతున్న ప్రజల ముందు యుంచుటకు సాహసించగలరని మనవి లేకున్న ప్రభుత్వ అధికారులే స్వయం నిర్వాణమునకు పూనుకొని, స్థానిక ప్రజల పౌర సౌకర్యలోపముల దూరపరచుటకు సత్వర చర్య తీసుకోగలరని ఆశించుచున్నాము.

ఇట్లు
జి. సంగమేశ్వర్

నిర్మల్ మున్సిపాల్టీ అశ్రద్ధ

అయ్యా!

నిర్మల్ కాలూకా మున్సిపాల్టీని గురించి ఇది వరకొకసారి హెచ్చరించబడినది కాని దానినిగురించి ప్రభుత్వం శ్రద్ధతీసుకుందా? ఒకవేళ తీసుకుంటే మరి నిర్మల్ మున్సిపాల్టీ ఇంతవరకు నిర్మల్ లోని అలోటును ఎందుకు తీర్చలేదు మరి ఇది ఎవరి అశ్రద్ధ. ఇంతకా మురికి కాలువలు మొదలగునవి బహిష్కండముగా విస్తరించుచున్న మురికికాలువవల్ల ప్రజలకు అనారోగ్యము కలుగవచ్చును. ఈ విషయము మున్సిపాల్టీకి తెలియదేమో! కాని ఒకసారి తెలియ పరిచినా దాని విషయముపై శ్రద్ధతీసుకోలేదంటే మున్సిపాల్టీ యొక్క అశ్రద్ధను ప్రజలకు తెలియ జేయుచున్నది. చిన్నచిన్న బజార్లలో అసలేరోడ్లులేవు మరియు ఎచట చూచినా మురికిగుంటలు కాలువలే కాని అమురికి బయటికిపోవు అవకాశమేలేదు బస్సుస్టాండులోని హోటళ్ళ మురికినీళ్ళన్ని రోడ్లపై ప్రవహించుచున్నవి. కాని ఈ విషయములపై మున్సిపాల్టీ శ్రద్ధ తీసుకొనడములేదు. ఇకనైనా శ్రద్ధ తీసుకొనగలరని వారియొక్క విజ్ఞప్తి.

ఇట్లు
నిర్మల్

పటేల్‌నగర్‌లో దొంగతనాలు

అయ్యా!

పటేల్‌నగర్, సైదాబాదు హాస్పిటల్ రోడ్డు కాలనీలో తరచుగా పట్టపగలు దొంగతనములు కలుగుచున్నవి కనుక దళాలు తగు శ్రద్ధను తీసుకొనకపోవటం ఎంతగానో విచారింపదగిన ఆందోళనకర విషయం, కాలనీలో నివసించు ప్రజలకు తగు భద్రత పొనరించు కర్తవ్యం రక్షక దళాలపై మన్నది. గృహ నిర్మాణ సంస్థకూడ నివాసస్థుల భద్రతకై తగు ఏర్పాట్లు చేయవలసి యున్నది

నిన్నటి మధ్యాహ్నం 132 ఎస్. ఆర్. టి. లో ప్రవేశించి స్త్రీలు పాత సామగ్రిని తస్కరించుకొనిపోయిరి. ప్రతి ఇంటిలో సామాన్యంగా నల్లాలు ఎత్తుకొనిపోవటం తరచు సంభవించుచున్నది. ప్రతి వ్యక్తి పనులమీద ఆఫీసులకు వెళ్ళుటంచేత ఇంటి భద్రతకై ఎట్టి ఏర్పాట్లను చేసుకొనలేకపోతున్నారు. కాబట్టి ఇచ్చట కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేయుమని రక్షక దళాలకు మీ పత్రిక ద్వారా విజ్ఞప్తి చేయుచున్నాము-

రాత్రిళ్ళు దోమల బెడదతోను, పగలు దొంగల భయముతోను నివాసస్థులు తల్లడిల్లి పోవుచున్నారు- పురపాలక సంఘము రక్షక దళములు కలసి నివాసస్థుల బెడదను సత్వరమే పోగొట్టగలరని తలుస్తున్నాము-

కాలనీకి విధి దీపములను వెంటనే ఏర్పాటు చేయవలసిన అవసరము కలదని పురపాలక సంఘమునకు కూడా విజ్ఞప్తి చేయుచున్నాము-

హైదరాబాదు ఇట్లు
ఎం- శ్రీరాం, వి- గోపాల్

జీవిత భీమా కార్పొరేషన్‌లో ఎలక్ట్రానిక్ కంప్యూటర్ల వాడకం

రెడ్డిహాస్టల్ ఆవరణలో జరిగిన సదస్సులో పలువురు ప్రముఖుల వ్యతిరేకత

హైదరాబాద్, మార్చి 18

స్వయంచలితయంత్రాలవాడకానికి వ్యతిరేకముగా నిన్న రెడ్డి హాస్టల్ ఆవరణలో జరిగిన సదస్సులో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. జీవితభీమా కార్పొరేషన్ వారు ఎలక్ట్రానిక్ కంప్యూటర్ల వాడకాన్ని ఎత్తివేయాలంతా వ్యతిరేకించారు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం సదస్సుకు ప్రారంభించారు-

అఖిలభారత జీవితభీమా ఉద్యోగుల సంఘ ప్రధానకార్యదర్శి శ్రీ పరోత్ దౌదరి అధ్యక్షత వహించారు. శ్రీ బావిలాల్ గోపాలకృష్ణయ్య, శ్రీ టి. కె. ఆర్. శర్మ, మజ్‌దూర్ సంఘ నాయకులు శ్రీమహాదేవసింగ్, శాసన మండలి సభ్యులు అతూర్ రహమాన్, శ్రీతిరామిరెడ్డి, ఎ-పి. టిః యు.సి. నాయకులు శ్రీరాజబహదూర్ గౌడు సదస్సులో ఉపన్యసించారు.

భద్రాచలం వెళ్లే యాత్రికులకు సూచన

ఖమ్మం, మార్చి 18

శ॥ 23 మార్చినుండి 5వ ఏప్రిల్ 66 వరకు జరుగు శ్రీరామనవమి ఉత్సవమునకు భద్రాచలం వెళ్ళే యాత్రికులందరు, కలరా మరియు మశూచికం సోకకుండా తమ తమ స్థలములందున్న ఆస్పత్రులు, మరియు పాలు సెంటర్లలో ఉచితముగా ఇంజక్షనులు వేయించుకొని శ్రీరామనవమి ఉత్సవము దర్శించగలరని కోరుచున్నాము. భద్రాచలంలో గూడా ఇంజక్షనులు వేయుటకు తగు ఏర్పాట్లు చేశారు.

కర్నూల్‌లో కళాప్రదర్శనం

(మా విలేఖరి)

కర్నూల్, మార్చి 18

ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయాలలో మనదేశ సంస్కృతిని బోధించే పుస్తకాలను, యింకా తదితర చిత్రలేఖన, శైల్పిక పుస్తకాలను ప్రభుత్వమే కొని పెట్టడం మంచిదని రాష్ట్ర సంస్కృతి వ్యవహారాల మద్దనిషేధమంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు తెల్పారు. కర్నూలు పట్టణాలోని "బి" క్యాంపు ప్రమదావని ఆధ్వర్యాన జిల్లా పరిషత్తు హాలులో ఏర్పాటుచేసిన కళాప్రదర్శనమును మంత్రి శ్రీఅప్పారావు ప్రారంభించారు.

ప్రారంభములో ప్రమదావని అధ్యక్షురాలు శ్రీమతి పి సుశీలమ్మ స్వాగతము తెల్పారు.

తర్వాత శ్రీ పాలాది రామయ్య (ఎం.ఎల్.సి) మాట్లాడుతూ కర్నూలు పట్టణములో నృత్య, సంగీత పాఠశాల పెట్టాలని, ఓపెన్ ఎయిర్ థియేటర్‌కు ఆర్థిక సహాయము చేయాలన్నారు. అనంతరం "కళా ప్రదర్శనము"ను మంత్రి శ్రీ అప్పారావు ప్రారంభించినారు.

సగరంలో నేడు

రిజర్వుబ్యాంకుస్పోర్ట్స్ క్లబ్ సహాయార్థము నెవస్టార్ సిండికేట్ వారు చీకటిరోజులు నాటకాన్ని నేటి సాయంత్రం 7గంటలకు ముఖ్యమంత్రి శ్రీబ్రహ్మానందరెడ్డి సమక్షంలో రవీంద్ర భారతి థియేటరులో ప్రదర్శిస్తారు.

న్యాయ పాలనలో మార్గదర్శకులు శ్రీ గజేంద్ర గడ్కర్

వీడ్కోలు సభలో ప్రణాళికా మంత్రిచే వారి సేవల ఉగ్గడింపు

కొత్తఢిల్లీ, మార్చి 18

శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ పని ధంగా రాజకీయ రంగంలో మార్గదర్శకులో, అదేవిధంగా న్యాయపాలనలో శ్రీ గజేంద్ర గడ్కర్ మార్గదర్శకులని, ప్రణాళికా మంత్రి శ్రీ అశోక్ మెహతా భారత ప్రధాన న్యాయమూర్తి సేవను ఉగ్గడించారు.

శ్రీ గజేంద్ర గడ్కర్ త్వరలో రిటైరు కానున్నారు.

కేంద్ర సాంఘిక వ్యవస్థ తీవ్రగతిని మారటానికి న్యాయశాస్త్రం ఉపయోగపడింది అంటే. అందుకు కారకులు శ్రీ గజేంద్ర గడ్కరేనని శ్రీ మెహతా అన్నారు సర్వెంట్సుఆఫ్ పీపుల్స్ సొసైటీవారు శ్రీగజేంద్రగడ్కరుకువీడ్కోలుఇవ్వటానికిప్రత్యేకసమావేశం ఏర్పాటుచేశారు, ఈ సమావేశంలో ప్రసంగిస్తూ మంత్రిశ్రీమెహతా ఈ విషయాన్ని తెల్పారు.

న్యాయశాస్త్రం, ఆర్థిక, సాంఘిక మార్పులనుతెచ్చే మహాయుధమని శ్రీ న్యాయమూర్తి గజేంద్ర గడ్కర్ వర్ణించారు. జడ్జీలు న్యాయపాలకులుగా మాత్రమే వ్యవహరించరాదని, న్యాయశాస్త్రాన్ని ప్రజలకు వివరించి, సంఘంయొక్క పౌరులుతమహక్కులను గుర్తించేట్లుచేయాలనివీరువివరించారు.

శస్త్ర చికిత్స లేకుండా 24 గంటలలో విశ్రాంతి పొందగలరు

ఒక వేళ మీరు చిన్న తనములో చెడుగా తిరిగినను, లేక వయస్సు చాటిన కారణముగా, బలహీనతగాను మరియు అనేక విధములుగా పాఠారణమైన మందులను తీసుకొనుట వలన రోగము నయము కాక విసుగు చెందిన యెడల ఈ దివ్యమే ప్రఖ్యాతి గాంచిన

డా॥ రాయ్ (గవర్నమెంట్ రిజిష్టర్డ్) పెక్స్ స్పెషలిస్టు

చాల విధములైన గుప్తరోగములను నయముచేసిన వారినికలిసికొని పోగొట్టుకొన్న శక్తిని, ఆరోగ్యమును, యౌవనమును, మరల 24 గంటలలో పొంది తమ జీవితమును, సుఖవంతము చేసుకొనుడు.

నరముల యొక్క బలహీనతకు ముందులవలెనే శాక, విద్యుచ్చికిత్సయంత్రముల వలన కూడ బాగుచేయబడును. దీని వలన అతిత్వరలో విశ్రాంతి పొందగలరు.

సం॥పరిచయ సమయము... ఉ॥ 8 గం॥ నుండి 1 గం. సా॥ 4 గం॥ నుండి 9-30 గం॥

రాయ్ మెడికల్ హాల్

1వ అంతస్తు సెంట్ మేరిస్‌రోడ్, మహాకార్ టాకీసు సమీపమున

సికింద్రాబాద్.

అడ్వాన్సు బుకింగ్ జనసమర్థంతో నడుస్తున్నది...

"మాధవి" నవలను ఉన్నత విలువలతో చిత్రీకరించబడింది.

కల్పనాలోక్స్:

కాజల్

(ఈస్టుమన్ కలర్)

తా: మీనాకుమారి, రాజ్‌కుమార్, ధర్మేంద్ర, పద్మిని, దుర్గాఖోటె, శైలేష్‌కుమార్, జాగిర్దార్, తివారి, ముంతాజ్, హెలెన్, మహమూద్.

నిర్మాత: పన్నాలాల్ మహేశ్వరి
దర్శకత్వం: రామ్మహేశ్వరి
సంగీతం: రవి
పాటలు: సాహిర్

18-3-66 (శుక్ర) ఉ॥ 11-30

గంటలకు బ్రహ్మాండమైన విడుదల

లిబర్టీ హైదరాబాద్ | ప్రకాష్ (మంగళ్‌హాట్), హైదరాబాద్ | మినర్వా సికింద్రాబాద్

శుక్ర, శని, ఆది 4 ఆటలు: ఉ॥ 11-30, 3-00, 6-15, 9-30

నిరాశపొందక ముందుగానే మీ సీట్లు రిజర్వు చేసుకోండి

లిబర్టీ, ప్రకాశ్‌లో: ఉ॥ 11-00 నుండి 1-00 మధ్య మరియు ఆటల సమయాలలో

మినర్వాలో : ఆటల సమయాలలో మాత్రమే.

హేమ ఫిల్మ్స్ ఎక్స్ఛేంజి (బెంగుళూర్) ధనలక్ష్మి పిక్చర్స్ ద్వారా రిలీజ్